# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 129 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 22 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948


## కోల్‌కతాలో కొనసాగుతోన్న హర్రర్ సీన్స్..

వైద్యురాలిపై హత్యాచార ఘటనతో దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది ముకుమ్మడి ఆందోళనకు దిగారు.




కోల్‌కతా, ఆగస్ట్ 21: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో హర్రర్ సీన్స్ ఒకదాని తర్వాత ఒకటి కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆర్ జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మిగతా..2లో

## పోలెండ్ చేరుకున్న ప్రధాని మోదీ

వార్సా: రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ బుధవారం (ఆగస్టు21) సాయంత్రం పోలెండ్ చేరుకున్నారు. రాజధాని వార్సాకు చేరుకున్న ప్రధానికి ఘనస్వాగతం పలికారు. భారత్, పోలెండ్ మధ్య దౌత్య సంబంధాలు 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా మోదీ పోలెండ్లో పర్యటిస్తున్నారు. పోలెండ్ పర్యటన ముగించుకున్న అనంతరం మోదీ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లనున్నారు.




## బస్సు ప్రమాదం .. 28 మంది పాకిస్థానీయులు మృతి

- ప్రమాదంలో 28 మంది మరణించగా, 23 మందికి తీవ్రగాయాలైనట్లు
- పాకిస్థాన్ యాత్రికులతో వెళుతున్న బస్సు ప్రమాదానికి గురైంది.
- వీరిలో 14 పరిస్థితి విషమంగా ఉందని పేర్కొంది.

టెహ్రాన్ : పాకిస్థాన్ యాత్రికులతో వెళుతున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 28 మంది మరణించగా, 23 మందికి తీవ్రగాయాలైనట్లు ఇరానియన్ స్టూడెంట్స్ న్యూస్ ఏజన్సీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. వీరిలో 14 పరిస్థితి విషమంగా ఉందని పేర్కొంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు వెల్లడించింది.



## కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు




- సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది.
- కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు.
- రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు.
- ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని

హైదరాబాద్: భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు.

# రియాక్టర్ పేలుడుపై సీఎం చంద్రబాబు ఆరా....

- అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు మంత్రి వాసంశెట్టి సుభాశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- 25 మందికి తీవ్రగాయాలు అయ్యాయి.
- రియాక్టర్ పేలిన ఘటనలో ముగ్గురు మృతిచెందగా..
- రియాక్టర్ పేలడంపై చంద్రబాబు, వాసంశెట్టి ఆరా తీశారు.
- ఎగసిపడుతున్న మంటల వల్ల పరిశ్రమ చుట్టుపక్కల భారీగా పొగ కమ్ముకుంది.
- గత ఐదేళ్ల పాలనలో పరిశ్రమల్లోకి థర్డ్ పార్టీ ఏజెన్సీలను రప్పించారు.




అనకాపల్లి: రాంబిల్లి మండలం అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్సియా ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు మంత్రి వాసంశెట్టి సుభాశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రియాక్టర్ పేలిన ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. 25 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను అనకాపల్లిలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. రియాక్టర్ పేలడంపై చంద్రబాబు, వాసంశెట్టి ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వాసంశెట్టి సుభాశ్ మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో ముగ్గురు కార్మికులు చనిపోయారు. ఎగసిపడుతున్న మంటల వల్ల పరిశ్రమ చుట్టుపక్కల భారీగా పొగ కమ్ముకుంది. పరిశ్రమ లోపల ఎంతమంది చిక్కుకున్నారో ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. పవన్ సాయి ఆస్పత్రిలో ఓ కార్మికుడి పరిస్థితి విషమంగా ఉంది. బాధిత కుటుంబాలు, కంపెనీతో మాట్లాడి కలెక్టర్ ద్వారా ఎక్స్ గ్రేషియా అందిస్తాం. అక్కడ దట్టమైన పొగ ఉండడంతో ఎంతమంది చనిపోయి ఉంటారనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి ఉంది. గత ఐదేళ్ల పాలనలో పరిశ్రమల్లోకి థర్డ్ పార్టీ ఏజెన్సీలను రప్పించారు. వారు అధికారం చెలాయించి కంపెనీల్లో సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నాం" అని చెప్పారు.

## అక్టోబర్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు..



కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ అక్టోబర్ 4 నుంచి 12 వరకు నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాలకు 3న సాయంత్రం అంకురార్పణ జరుగనున్నది. దీంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వాహన సేవలపై స్వామివారి విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. అయితే, బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో గదుల కేటాయింపుపై తిరుమల తిరుపతి దేవస్థానం బుధవారం కీలక ప్రకటన చేసింది. తిరుమలకు వచ్చే సాధారణ యాత్రికులకు మరిన్ని వసతి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో బ్రహ్మోత్సవాల సమయంలో వివిధ ట్రస్ట్‌లు, స్కీమ్‌ల దాతలకు వసతి బ్లాక్ చేసినట్లు పేర్కొంది. అక్టోబర్ 4న ధ్వజారోహణం, 12న చక్రస్నానం జరిగే రోజుల్లో మినహా దాతలకు అందుబాటులో ఉన్న ప్రత్యేకాధికారాల ప్రకారం దర్శనానికి అనుమతిస్తారని, దాతలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని దేవస్థానం బోర్డు కోరింది.

## చంద్రబాబుపై ప్రశంసలు.. జగన్‌పై విమర్శలు..

### స్వరం మార్చిన వైసీపీ నేతలు..

- అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించిన నేతలు
- పరిపాలనలో చంద్రబాబు ఎంతో అనుభవం ఉన్న నాయకుడంటూ ప్రశంసలు
- వైసీపీ ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపిస్తే చాలు..
- కేంద్రప్రభుత్వ సహకారం ఉండటంతో ఏపీని మరింత బాగా అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు.
- అమరావతి, పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేయాలని లక్ష్యంగా



వివరాలు 2లో..

అమరావతి : ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నేతలకు అసలు విషయం తెలిసొచ్చిందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించిన నేతలు ప్రస్తుతం స్వరం మార్చారు. పరిపాలనలో చంద్రబాబు ఎంతో అనుభవం ఉన్న నాయకుడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎన్నికల ముందు వరకు జగన్‌ను ఓ రేంజ్‌లో పొగిడిన నేతలు ఇప్పుడు ఆయనపై ఆగ్రహంగా ఉన్నారు. కొందరు నేతలైతే జగన్‌కు గుడ్‌బై చెప్పి రాజకీయాలకు దూరంగా ఉంటే.. మిగతా..2లో

## వైసీపీ ఐదేళ్ల పాలనలో విశాఖను అడ్డగోలుగా దోచుకున్నారు : మంత్రి కొల్లు రవీంద్ర




విశాఖలోని సింహాద్రి అప్పన్న ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు.

రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందని, పారిశ్రామికవేత్తలను బెదిరించారని ఆరోపించారు.

అమరావతి : వైసీపీ ఐదేళ్ల పాలనలో విశాఖను అడ్డగోలుగా దోచుకున్నారని ఎక్సైజ్‌శాఖమంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. కొండలను, గుట్టలను, గనులను దోచుకున్నారని, ప్రజల డబ్బులతో రిషికొండపై

## బొత్సకు భారీ బహుమానం




విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైఎస్ఆర్సీపీకి 538 సభ్యులు బలం ఉంది.

బొత్స సత్యనారాయణతో పోల్చుకుంటే ఆయనకు ఉన్న అనుభవం తక్కువే.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మిగతా..2లో

## ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం



- గోలన్ హైట్స్‌లోని ప్రైవేటు ఇళ్లపై రాకెట్ దాడులు
- 100 మందికిపైగా సామాన్య పౌరులు, 23 మంది సైనికులు ఉన్నారు.
- దాడుల్లో 500 మంది లెబనాన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా.

ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా 50 రాకెట్లతో విరుచుకుపడింది. గోలన్ హైట్స్‌లోని ప్రైవేటు ఇళ్లపై రాకెట్ దాడులు జరిపినట్లు సమాచారం. ఓ గ్యాస్ లీక్ ఘటనను అడ్డుకోవడం ద్వారా భారీ ప్రమాదాన్ని నిరోధించామని గోలన్ హైట్స్ మిగతా..2లో

# సైబర్ నేరాలు అరికట్టేలా ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్..

- గత ప్రభుత్వం శాంతి భద్రతలను నిర్వీర్యం చేసిందని, నేరాలు
- మహిళా భద్రత సహా, వివిధ నేరాల్లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం సమీక్ష
- రైల్వే స్టేషన్లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని సీఎం చెప్పారన్నారు.
- గంజాయి నియంత్రణకు రాష్ట్ర వ్యాప్త ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయం



వివరాలు 2లో..

అమరావతి: ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం శాంతి భద్రతలను నిర్వీర్యం చేసిందని, నేరాలు పెరిగిపోయయని ఆమె పేర్కొన్నారు. మిగతా..2లో

## ఆ ఏరియాలో దంచికొడుతున్న వర్షం



- మంగళవారాల్లో హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురవగా..
- నగరం పశ్చిమాన ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంపై వర్షం ఎఫెక్ట్ భారీగా ఉంటోంది.

హైదరాబాద్: గడిచిన మూడు, నాలుగు రోజులుగా మిగతా..2లో

## బస్సు ప్రమాదం .. 28 మంది పాకిస్థానీయులు మృతి

మొదటి పేజి తరువాయి

సెంట్రల్ ఇరాన్ ప్రావిన్స్ యాజ్డ్‌లో మంగళవారం రాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక అత్యవసర అధికారి మహ్మద్ అలీ మాలెక్‌జాదేహ్ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 51 మంది ఉన్నారని అన్నారు. గాయాలైన వారిలో 14 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. బస్సు బ్రేకింగ్ సిస్టమ్‌లో సాంకేతిక లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. 7వశతాబ్దానికి చెందిన షియా ప్రవక్త అర్బయిన్ 40 రోజుల సంతాప దినాలను పురస్కరించుకుని పలువురు షియా ముస్లింలు ఇరాక్‌కు వెళుతుంటారు. వీరంతా ఇరాక్‌లోని కర్బాలాలో అర్బయిన్ తీర్థయాత్రలో పాల్గొంటారు. ప్రతి ఏడాది ఈ ప్రాంతానికి వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది చేరుకుంటూ ఉంటారు.

## కోల్‌కతాలో కొనసాగుతోన్న హర్రర్ సీన్స్..

మొదటి పేజి తరువాయి

వైద్యురాలిపై హత్యాచార ఘటనతో దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. అలాంటి వేళ కోల్‌కతా మహానగరంలో దక్షిణ శివారు ఆనందపూర్ గ్రామంలోని రహదారి పక్కన పొదల్లో తీవ్రగాయాలతో పడి ఉన్న మహిళ మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు.

### పాపం.. షాజహాన్ కథ వింటే కన్నీళ్లాగవు

దీంతో పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం కోల్‌కతా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సదరు మహిళ.. స్థానికురాలు కాదని గ్రామస్తులు పేర్కొన్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వస్తేనే కానీ.. ఈ కేసులో ముందుకు వెళ్లడానికి లేదని పోలీసులు తెలిపారు.

### తప్పుంటే.. దగ్గరుండి ఫామ్ హౌస్ కూలగొట్టిస్తా

ఇప్పటికే ఆర్ జీ కార్ మెడికల్ కాలేజీ వైద్యురాలిపై హత్యాచార ఘటనతో మమతా బెనర్జీ ప్రభుత్వ పాలన మసకబారిందనే ఓ ప్రచారం సాగుతుంది. సరిగ్గా అలాంటి వేళ నగర శివారులో మరో మహిళ మృతదేహం ఇలా బహిర్గతం కావడంతో మమతా బెనర్జీ ప్రభుత్వం మరోసారి చిక్కుల్లో పడినట్లయింది. ఆగస్ట్ 9వ తేదీన ఆర్ జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో సెమినార్ హాల్లో విశ్రాంతి తీసుకుంటున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెమినార్ హాల్లో అర్థ నగ్న మృతదేహాన్ని ఆసుపత్రి సిబ్బంది గుర్తించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి కోల్‌కతా హైకోర్టు అప్పగించింది. అలాగే ఈ ఘటనపై దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది ముకుమ్మడి ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అలాంటి పరిస్థితుల్లో కోల్‌కతాలో మరో మృతదేహం ఇలా రహదారి పక్కన పడి ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ ఐదేళ్ల పాలనలో విశాఖను అడ్డగోలుగా దోచుకున్నారు

మొదటి పేజి తరువాయి

ప్యాలెస్ కట్టుకున్నారని దుయ్యబట్టారు. విశాఖలోని సింహాద్రి అప్పన్న ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి అధికారులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక దర్శనం అనంతరం అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న బాధలను పరిష్కరించేందుకు చంద్రబాబు పవన్‌కల్యాణ్ కూటమిగా ఏర్పడి మొన్నటి ఎన్నికల్లో పోటీ చేశారని తెలిపారు. ప్రజలు కూటమికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చి ఆశీర్వాదించారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అన్ని వసతులు సమకూరుస్తామన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందని, పారిశ్రామికవేత్తలను బెదిరించారని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అన్ని రకాల పెన్షన్లు పెంచి నేరుగా లబ్దిదారులకు అందజేసే కార్యక్రమాన్ని చేపడుతుందని పేర్కొన్నారు.

## ఆ ఏరియాలో దంచికొడుతున్న వర్షం

మొదటి పేజి తరువాయి

భాగ్యనగరాన్ని వరణుడు వదలట్లేదు. సోమ, మంగళవారాల్లో హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురవగా.. బుధవారం కూడా అదే పరిస్థితి నెలకొంది. నగరం పశ్చిమాన ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంపై వర్షం ఎఫెక్ట్ భారీగా ఉంటోంది. ఇవాళ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్, హైటెక్‌సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కొత్తగూడ, హఫీజ్‌పేట్, రాయదుర్గం, మియాపూర్, మదీనగూడ, అల్విన్ రోడ్స్, బీహెచ్‌ఈఎల్ చౌరస్తా, నల్లగండ్ల, తెల్లాపూర్, హెచ్‌సీయూ, మసీద్ బండ, గుల్‌మోహర్ పార్క్ కాలనీ, లింగంపల్లి రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఇక బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, షేక్ పేట, ఖాజాగూడ, మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. చిరు జల్లులు కురుస్తున్నాయి.

### భారీగా ట్రాఫిక్ జామ్..

వర్షాల ప్రభావంతో శేరిలింగంపల్లిలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండటం, దానికి వర్షాలు తోడవటంతో రెండు కి.మీ.ల మేర ట్రాఫిక్ స్తంభించింది. అటు అన్ని సిగ్నళ్ల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఆఫీసులు విడిచిపట్టే సమయం కావడంతో ఒక్కసారిగా వాహనాలు రోడ్లపైకి వచ్చేశాయి. ఐటీ కారిడార్ నుంచి వస్తున్న వాహనాలతో ఐకియా, రాయదుర్గం, హైటెక్ సిటీల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అటు నగరంలోని దాదాపు అన్ని రూట్లలో మెట్రో రైళ్లు కిక్కిరిసి వస్తున్నాయి. ఇప్పటికే నగరానికి భారత వాతావరణ శాఖ నాలుగు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్‌ఎంసీ అధికారులు సూచించారు.

## ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం

మొదటి పేజి తరువాయి

అగ్నిమాపక విభాగం వెల్లడించింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఆయుధ నిల్వ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఇటీవల వైమానిక దాడులు జరిపింది. ఇందుకు ప్రతీకారంగానే రాకెట్లతో దాడులు చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. మంగళవారం ఒక్కరోజే 200 రాకెట్లతో దాడి చేశామని తెలిపింది. ఇలా దాదాపు 10నెలలుగా ఇరుపక్షాల మధ్య జరుగుతోన్న దాడుల్లో 500 మంది లెబనాన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. వీరిలో ఎక్కువమంది మిలిటెంట్లు ఉండగా.. 100 మందికిపైగా సామాన్య పౌరులు, 23 మంది సైనికులు ఉన్నారు.

### చర్చల్లో పురోగతి లేకుండానే..

మరోవైపు ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ కోసం యత్నిస్తోన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చేపట్టిన ఈజిప్టు పర్యటన ముగిసింది. కాల్పుల విరమణ, బందీల విడుదలకు అడ్డంకిగా మారిన విభేదాలను పరిష్కరించుకునే ఒక ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం తెలిపిందని, హమాస్ కూడా దీనికి సమ్మతి తెలపాలని ఆయన కోరారు. కానీ, ఇజ్రాయెల్ కొత్త డిమాండ్లపై హమాస్ విమర్శలు గుప్పించింది. ఈ క్రమంలో ఈజిప్ట్, ఖతర్‌లోని మధ్యవర్తులతో సమావేశమైన బ్లింకెన్.. కాల్పుల విరమణలో ఎటువంటి పురోగతి లేకుండానే వెనుదిరిగారు. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం మొదలైన తర్వాత పశ్చిమాసియాలో అమెరికా విదేశాంగశాఖ మంత్రి పర్యటించడం ఇది తొమ్మిదోసారి.

## 28 మంది చిన్నారులు మృతి : గుజరాత్ మంత్రి



గాంధీనగర్ : జులైలో మొదటి కేసు వెలుగుచూసినప్పటి నుండి ఇప్పటి వరకు 28 చిన్నారులు చండీపురా వైరస్‌తో మరణించినట్లు బుధవారం గుజరాత్ ప్రభుత్వం తెలిపింది. ఈ చిన్నారులంతా 14ఏళ్ల వయస్సులోపు వారేనని పేర్కొంది. రాష్ట్ర అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఉమేష్ మక్వానా అడిగిన సంక్షిప్త నోట్ ప్రశ్నకు వైద్య శాఖ మంత్రి రుషికేష్ పటేల్ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో మొత్తం 164 మెదడువాపు వ్యాధి కేసులు నమోదవగా, చండీపురా వైరస్ సహా ఇతర వ్యాధికారక క్రిములు కారణమవుతున్నాయి. వీరిలో 101 మంది చిన్నారులు మరణించారని తెలిపారు. మొత్తం 164 కేసులలో, 61 చండీపురా వైరస్ కేసులు అని అన్నారు. చండీపురా వైరస్ తీవ్రమైన జ్వరం వస్తుంది. ఫ్లూ లక్షణాలతో పాటు తీవ్రమైన మెదడువాపు వ్యాధి ఉంటుంది. ఈ వైరస్ దోమలు, పేలు, శాండ్ ఫ్లైస్ ( ఇసుక ఈగలు) ద్వారా వ్యాపిస్తోంది. చండీపురా వైరస్‌ను వ్యాప్తి చేసే శాండ్‌ఫ్లైస్ .. లోతట్టు ప్రాంతాల్లో ఉండే మట్టి నివాసాల పగుళ్లలో నివసించడం సర్వసాధారణమని అన్నారు. 14ఏళ్లలోపు 101 మంది చిన్నారులు తీవ్రమైన మెదడువాపు వ్యాధితో మరణించారని అన్నారు. వీరిలో 28 మంది చండీపురా వైరస్‌తో, 73 మంది ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా వచ్చే మెదడువాపు వ్యాధితో మరణించారని పటేల్ తెలిపారు. చికిత్స అనంతరం 63 మంది డిశ్చార్జ్ అయ్యారని, నలుగురు ఇప్పటికి వైద్యుల సంరక్షణలో ఉన్నారని అన్నారు. గత వారం రోజులుగా ఒక్క కొత్త కేసు కూడా రాలేదని, గడిచిన 12 రోజుల్లో ఒక్క మృతి కేసు కూడా నమోదు కాలేదని దీంతో పరిస్థితి నియంత్రణలోనే ఉందని అన్నారు.

# కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు




మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### కేటీఆర్‌పై విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టార్గెట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు.

### లోపాయికారి ఒప్పందం..

కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# చంద్రబాబుపై ప్రశంసలు.. జగన్‌పై విమర్శలు..



మొదటి పేజి తరువాయి

మరికొందరు పార్టీలో ఉంటూనే సొంత పార్టీపై విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలు పరిమితులకు మించి వ్యవహరించారని బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. మరోవైపు కనీసం ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలు కాకుండానే తొందరపడి విమర్శలు చేయడం సరికాదంటూ వైసీపీ అధినేత తీరును కొందరు నాయకులు ఖండిస్తున్నారు. ఇలా అధికారం దూరమైన తర్వాత వైసీపీ నేతల తీరులో మార్పు స్పష్టంగా కనిపిస్తోందట. వైసీపీ ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపిస్తే చాలు.. అవతలి వ్యక్తులను టార్గెట్ చేసిన నేతలు.. అవ్వన్నీ కక్ష సాధింపులో భాగంగా చేసినవేనని ఒప్పుకుంటున్నారు. మొత్తానికి అధికారం మారడంతో నేతల స్వరం కూడా మారిందనే చర్చ సాగుతోంది.

### లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ముందుకు అడుగులు..

### చంద్రబాబుపై..

అధికారం కోల్పోయిన తర్వాత తమకు అసలు విషయం అర్థమైందని మనసులో మాట బయటపెట్టారు విశాఖపట్టణం మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ. ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. చంద్రబాబు పరిపాలనలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడని ఒప్పుకున్నారు. ఆయన కష్టపడే మనిషని.. దీనిని ఎవరైనా ఒప్పుకోవాలన్నారు. 24 గంటలు కష్టపడతారన్నారు. పని బాగా చేస్తారని, చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని ఎంవీవీ పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ సహకారం ఉండటంతో ఏపీని మరింత బాగా అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆయనకు ఉన్న పాలనా అనుభవం ఉపయోగించి పారిశ్రమలను రాష్ట్రానికి తీసుకురాగల సామర్థ్యం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తే మరింత బాగుంటుందని ఎంవీవీ అభిప్రాయపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును తీవ్రస్థాయిలో విమర్శించిన నేతలు.. ఒక్కసారిగా స్వరం మార్చి వాస్తవాలు ఒప్పుకోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

### బాబు కాదు.. ఢిల్లీలో ఇకపై చక్రం తిప్పేది చినబాబేనట..!!

### వైసీపీ పాలనపై..

2020 నుంచి 2022 వరకు విశాఖపట్టణంలో చీకటి పాలన సాగినట్లు అనిపిస్తుందని ఎంవీవీ పేర్కొన్నారు. నేరుగా పేరు ప్రస్తావించకపోయినా పరోక్షంగా విజయసాయిరెడ్డిని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విశాఖలో అందరినీ ఇబ్బందులు పెట్టేవారన్నారు. విజయసాయిరెడ్డిని విశాఖ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తప్పించిన తర్వాత తాము కొంత ఊపిరిపీల్చుకున్నట్లు తెలిపారు. విజయసాయిరెడ్డి అరాచకాల కారణంగా స్థానికంగా తనతో పాటు ఎంతోమంది నాయకులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు ఎంవీవీ తెలిపారు. దీంతో విజయసాయిరెడ్డి అక్రమాలపై సొంతపార్టీ నేత పెదవి విప్పడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వం విజయసాయి అక్రమాలపై విచారణ చేసి.. ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది వేచిచూడాలి

# బొత్సకు భారీ బహుమానం



మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి, శాసన మండలి సభ్యుడు బొత్స సత్యనారాయణకు భారీ బహుమతి లభించింది. శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా నియమితులు అయ్యారు.

### ఈ మేరకు వైఎస్ఆర్సీపీ నిర్ణయం తీసుకుంది.

ఇటీవల జరిగిన విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఉదయమే ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూరకంగా కలిశారు. ఆ కొద్దిసేపటికే- బొత్స సత్యనారాయణను శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా అపాయింట్ చేస్తూ వైఎస్ఆర్సీపీ అగ్రనాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనకు ఉన్న అపారమైన రాజకీయ అనుభవాన్ని శాసనమండలిలో వినియోగించుకోవాలనే ఉద్దేశంతో వ్యూహాత్మక వ్యవహరించింది. ఎంపీగా, ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలంగా ఆయన రాష్ట్ర రాజకీయాల్లో ఉంటూ వస్తోన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు ఓటమి ఎదురైంది. చీపురుపల్లి నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 11 వేలకు పైగా ఓట్ల తేడాతో టీడీపీకి చెందిన కిమిడి కళా వెంకట్రావ్ చేతిలో పరాజయం చవి చూశారు. దీనితో ఆయనను మండలికి పంపించింది వైఎస్ఆర్సీపీ. మొన్నటి శాసన మండలి ఉప ఎన్నికలో బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా గెలిచిన విషయం తెలిసిందే. టీడీపీ- జనసేన-బీజేపీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. తమ అభ్యర్థిని నిలబెట్టలేదు. ఈ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో బొత్స ఎన్నిక లాంఛనప్రాయమైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 838 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓట్లు ఉండగా.. వైఎస్ఆర్సీపీకి 538 సభ్యులు బలం ఉంది. ఎలాగూ ఓటమి తప్పదనే ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేయడం పట్ల ఎలాంటి ఆసక్తి చూపలేదు తెలుగుదేశం పార్టీ. ప్రస్తుతం- వైఎస్ఆర్సీపీకే చెందిన లేళ్ల అప్పిరెడ్డి.. శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తోన్నారు. బొత్స సత్యనారాయణతో పోల్చుకుంటే ఆయనకు ఉన్న అనుభవం తక్కువే. చట్టసభకు ఎన్నిక కావడం కూడా తొలిసారే. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని బొత్సను ప్రతిపక్ష నేతగా నియమించింది.

# సైబర్ నేరాలు అరికట్టేలా ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్..



మొదటి పేజి తరువాయి

కొన్ని కేసులను రీ-ఇన్వెస్టిగేట్ చేస్తామని తెలిపారు. ప్రతి కేసునూ రీ-ఇన్వెస్టిగేషన్ చేయలేం కానీ.. సంచలనం రీ-ఇన్వెస్టిగేషన్ డిమాండ్ ఎక్కువగా ఉంటే ఆలోచన చేస్తామన్నారు. మహిళా భద్రత సహా, వివిధ నేరాల్లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం సమీక్ష చేశారని హోం మంత్రి తెలిపారు. ప్రతీ పోలీసు స్టేషన్ వద్ద కనీసం 6 సీసీ కెమెరాలు పెట్టాలని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. అయినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దీనికి సంబంధించిన నిధుల్ని తక్షణం విడుదల చేయాలని సీఎం ఆదేశించారన్నారు. అలాగే నేర పరిశోధనలో కీలకమైన వేలిముద్రల గుర్తింపు కోసం కూడా గత ప్రభుత్వం జాగ్రతలు తీసుకోలేదన్నారు.

నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం కల్పించేలా పోలీసు శాఖ పని చేయాలి..

ఏపీలో 15 వేల సీసీ కెమెరాలు ఉన్నాయి కానీ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎన్ని పని చేస్తున్నాయన్నది తెలియని పరిస్థితి నెలకొందన్నారు. నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలు, మహిళా కళాశాలలు, మెడికల్ కళాశాలలు, బస్టాండు, రైల్వే స్టేషన్లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని సీఎం చెప్పారన్నారు. పోలీసులకు కొత్త వాహనాలు కొనుగోలుకు సీఎం నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. గంజాయి సాగు, రవాణాను గుర్తించి చర్యలు చేపట్టాలని సీఎం సూచించారని స్పష్టం చేశారు. గంజాయి నియంత్రణకు రాష్ట్ర వ్యాప్త ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. పాఠశాల, కళాశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్సు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. సైబర్ నేరాల సంఖ్య ఎక్కువగా పెరిగిందని.. సైబర్ నేరాలు అరికట్టేలా ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.

### కన్నయ్యనాయుడిని సన్మానించిన సీఎం చంద్రబాబు

విజయవాడలో పోలీసు అకాడమీకి కూడా ప్రతిపాదనలు చేశామన్నారు. విశాఖలో గ్రే హౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పోలీసులకు ఇన్వెస్టిగేషన్ ఛార్జీలు కూడా చెల్లించాలని నిర్ణయం జరిగిందన్నారు. 2019లో ఎక్కడ అయితే ఆపామో.. ఇప్పుడు 2024లో అక్కడ మొదలు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అమరావతిపై కక్షతో ఫోరెన్సిక్ ల్యాబ్ కూడా గత ప్రభుత్వం పెట్టకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గతంలో పొరుగు రాష్ట్రాలపై ఫోరెన్సిక్ నివేదికల కోసం ఆధారపడాల్సి వచ్చిందన్నారు. తక్షణం ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణం కోసం సీఎం అనుమతిచ్చారని మంత్రి అనిత వెల్లడించారు. జగన్, జగన్ కుటుంబ భద్రతపై హోం మంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎంగా ఉన్నప్పుడు తన భద్రత కోసం 980 మందిని నియమించుకున్నారని విమర్శించారు. భద్రత కోసమే నెలకు రూ. 6 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. జగనుకు ఇప్పటికీ జెడ్ ప్లస్ సెక్యూరిటీనే కొనసాగుతోందన్నారు. జగన్ తల్లి విజయమ్మకు, ఆయన సతీమణి భారతికి జగన్ సీఎంగా ఉండగా 1o1 మాత్రమే భద్రత ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం మా ప్రభుత్వం వారికి 2o2 భద్రత కల్పిస్తోందన్నారు. జగన్ సీఎంగా ఉండగా భువనేశ్వరి, బ్రాహ్మణికి భద్రత తొలగించారని తెలిపారు. 36 రాజకీయ హత్యలు జరిగాయన్న ఆరోపణలకు జగన్.. ఇప్పటికీ ఆధారాలు ఇవ్వలేదన్నారు.

# పదేళ్లో లెక్క.. ఇప్పుడో లెక్క.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

గత పది సంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని.. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నిమిషం కూడా వృథా చేయమన్నారు. ఎర్రుపాలెం మండలం జములాపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. జములాపురాన్ని రాష్ట్రానికి ఒక పర్యాటక కేంద్రంగా మార్చే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. "ఎనిద్రం చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులు రెండు రోజులపాటు జమలాపురంలో గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశాను. జములాపురం టూరిజం ప్రాజెక్టుగా ప్రకటించినప్పటికీ.. గత 15 పాలకుల అలసత్వం వల్ల అభివృద్ధి జరగలేదు. జమలాపురం చెరువు అహ్లాదకరంగా ఉండేలా అనుమతులు మంజూరు చేశాం. త్వరలో పనులకు శంకుస్థాపన చేస్తాను. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి అధికారికంగా తూము ఏర్పాటు చేయించి జమలాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తా. ఎరుపాలెం మండలం మొత్తాన్ని సాగర్ మూడవ జోన్ నుంచి రెండవ జోన్ లోకి మార్చి మండలంలో ఎక్కడ సాగు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతా. రెండో జోన్లో మార్చేందుకు అవసరమైన సర్వేలు, మ్యాపులు, ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు. త్వరలోనే జీవో విడుదల అవుతుంది. ఇందుకుగాను బడ్జెట్లో అవసరమైన నిధులు కేటాయించాం." అని స్పష్టం చేశారు.

ఆ ప్రశ్నకు షాకయిన సమంత.. దెబ్బకు ముఖకవళికలు మారిపోయాయ్!

ఎర్రుపాలెం మండలం మొత్తం రోడ్లు వేసి ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు వీలుగా రహదారులు నిర్మిస్తామని.. మండలం మొత్తం ఒక రింగ్ రోడ్డులా అభివృద్ధి చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. కట్లేరు ఆధునికీకరనకు నిధులు మంజూరు చేశామన్నారు. మధిర నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. ఆర్థిక, విద్యుత్ , ప్రణాళిక శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. మీరిచ్చిన అవకాశంతో ఆర్థిక మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయగలిగానని తెలిపారు. నాకు మీరు వేసిన ఓటు విలువను పెంచారన్నారు.

# ప్రభుత్వ స్థలాలు, ట్రస్ట్ భూములు కబ్జాలకు గురికాకుండా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత,

## లేదంటే భవిష్యత్తు భాగ్యనగరని కాంక్రీట్ జంగల్ గా చూడక తప్పదు..



రంగారెడ్డిజిల్లా శేరిలింగంపల్లి, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : హైదరాబాద్ మినీ ఇండియా గా పిలుచుకునే భాగ్యనగరం తెలుగు రాష్ట్రాల రాజధానిగా ప్రసిద్ధిగాంచి తెలంగాణ రాష్ట్ర రాజధానిగా ఉన్న భాగ్యనగరం తెలుగువారి కలలకు స్వర్గ నగరము ఎందుకు అంటే తెలుగు వారు ఎక్కడ ఉన్నా భాగ్యనగరంలో ఒక ఇల్లు ఉండాలని కలలు కంటూ ఉంటారు వారిలో కలలు తీరిన వాళ్ళు ఉంటారు కలలు కోరికలుగా మిగిలిన వాళ్లు ఉంటారు ఇక్కడ నివసించాలని ప్రతి ఒక్క తెలుగువారు అనుకుంటారు దినికి కారణం ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల వారికి రాజధానిగా ఉండింది ఒక కారణమైతే ఇక్కడి వాతావరణం మరో అద్భుతం ఎందుకంటే నగరం చుట్టూ అటవీ శాఖకు సంబంధించిన వనాలు ఉండటం, నగరంలో వందల ఎకరాల్లో కొలువుతీరిన విశ్వ విద్యాలయాలు మరో కారణం,, బ్రదర్ అయితే ఏంటి అంటారా ?? కథనంలోకి వస్తున్నాను పైన చెప్పుకున్న భాగ్యనగరం ఒకప్పుడు అలా ఉండేది అని భావితరాలకు చెప్పుకోక తప్పదు ఎందుకు అంటే భవిష్యత్తు భాగ్యనగరని రానున్న తరాలకు మనము కాంక్రీట్ జంగల్ గ ఇవ్వబోతున్నాము కాబట్టి అదేంటి ఇలా అంటున్నారు అవును భూ ఆక్రమణలపై ప్రశ్నించ లేని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామ్యండే అవును, భూ బకాసురులు ఒకవైపు అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ఎల్లప్పుడూ ఎదురు చూసే ప్రభుత్వ అధికారులు ఒకవైపు నా భాగ్యనగరాన్ని శ్వాస తీసుకోనివ్వకుండా కబ్జా కోర్లు అవినీతి అధికారులు కలిసి చట్టంలోని లొసుగుల్ని అడ్డం పెట్టుకొని కాంక్రీట్ జంగల్ గా మార్చేశారు అని తెలిసిన ఉన్న కొంత నైనా కాపాడుకుందాం అనేదే నా ఈ ప్రయత్నం భాగ్యనగరంలో ఇంకా చాలావరకు ప్రభుత్వ బూములు ట్రస్ట్ సంబంధిత భూములు ఉన్నాయి మీ మండల కేంద్రాలలో డివిజన్లో ఉండే ఉంటుంది భావిభారత పౌరులుగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాటిని కాపాడుకోవలి వాటిని కాపాడుకోవడం మన బాధ్యత, ట్రస్ట్ భూములుగా ఉండే భూముల్లో చట్టపరమైన నిబంధనలతో కూడిన కొన్ని నియమాలు ఉంటాయి వాటిలో నిర్మాణాలు చేపట్టాలంటే వాటిని తప్పనిసరి అనుసరించాల్సి ఉంటుంది అయితే ఆ భూముల్లో ఆక్రమాలకు అక్రమ నిర్మాణాలకు పాల్పడేవాలు రెవెన్యూ మున్సిపల్ లేదా టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి చట్టంలోని కొన్ని వేసులుబాటులను ఆసరాగా చేసుకుని కబ్జాలకు అక్రమ నిర్మాణాలకు ఆ స్థలాలు గురవుతాయి ఉదాహరణకు శేరిలింగంపల్లి మండలంలోని జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21, లో గల మాదాపూర్ అయ్యప్ప సొసైటీ, మరియు చందా నాయక్, తాండ లోని సర్వే ఆఫ్ ఇండియా కాలనీ, ఈ భూములు గురుకుల్ ట్రస్ట్ కు సంబంధించినవి కొంతమంది భూ భకాసురులు కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వ పెద్దల్ని అడ్డంగా పెట్టుకుని వెంచర్లుగా మార్చి విక్రయించా సాగారు ఆ తర్వాత ఇది ట్రస్ట్ భూములని సోషలిస్టులు సాంగా సేవకులు తెలుసుకొని చట్టపరంగా అప్పటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా ఈ భూములు తిరిగి గురుకుల ట్రస్ట్ కి అప్పగించాల్సిందిగా తీర్పునిచ్చింది అయినా ఆశ వీడని భూ బకాసురులు సుప్రీంకోర్టుని సంప్రదించగా అప్పటి సుప్రీంకోర్టు గురుకుల ట్రస్ట్ భూములను ప్రస్తుతానికి వివాదాస్పద భూములుగా పరిగణిస్తూ ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని తీర్పునిచ్చింది,. అయినా కబ్జాకోరులు భూములపై ఆశ చంపుకోలేక సుప్రీంకోర్టు తీర్పుని కాలరాస్తూ మళ్లీ వాళ్లకున్న ప్రభుత్వ పెద్దల అండదండలతో ఆ స్థలాలను విక్రయించసాగారు కొన్నాళ్లకు

### భాగ్యనగరం అభివృద్ధితోపాటు ఆ భూముల విలువలు

కోట్లకు మారాయి, అక్రమార్కులు విషనాగుల కోరలు విరుచుకుంటూ ఆ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు తొలి అడుగు ఎలాగంటే రామాయణంలో సీతాదేవి అపహరణకు రాక్షసుడైన మారిచూడు, బంగారు జింకగా మారినట్టు, మొదలైంది నిర్మాణాలు అలా నెమ్మదిగా సాగుతున్నాయి కాలం గడుస్తోంది ఒకటిగా ఉన్న తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయాయి మాదాపూర్ అయ్యప్ప సొసైటీ ,సర్వే ఆఫ్ ఇండియా కాలనీలలో, రియల్ ఎస్టేట్ ముందుకంటే ఇంకా బాగా పుంజుకుంది అక్కడి నిర్మాణాలకు అనుసంధానమైన ప్రభుత్వ కార్యాలయాలకు ఎంతో కొంత ముట్ట చేరుస్తున్నారు ఈ ప్రభుత్వ కార్యాలయాల్లో జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21, టౌన్ ప్లానింగ్ విభాగం ది ముఖ్య పాత్ర ఎందుకంటే నిర్మాణ దారులకు ఆశ పెరిగింది కనీస నిర్మాణ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా స్థలవిస్తీర్ణతకు సంబంధం లేకుండా లోతైన సెల్లార్లతో ఆకాశమే హద్దుగా అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తున్నారు ,సెల్లార్ లోతును చూసి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఇన్నయ్య, ముసి ముసిగా మురిసిపోతాడు, తన సహచరుడైన మరో వ్యక్తి పైకి తలెత్తి చూస్తూ స్లాబులు లెక్కిస్తూ తన చోక్కాకున రెండు గుండీలు విప్పేసి కాలర్ ఎగరేసుకుంటూ సిమెంటు దుమ్ము ధూళితో కూడిన వాయు కాలుష్యాన్ని నెమ్మదిగా పిలుస్తూ ఆనంద పడిపోతాడు తనే షనైయ్యే. సెల్లార్లను స్లాబ్ లను ఎస్ ఎఫ్ టీ లుగా లెక్కలు వేసుకుని అక్రమార్కులు చేసిన తప్పిదాలకు గాను నల్ల రంగు సంచిల రూపంలో పెద్ద మొత్తంలో నల్ల సంచిలు పంచాల్సినవారికి కొంతపంచి, మిగతా సంచిలు కథానాయకులైన ఇన్నయ్య. షనైయ్యలు పంచుకుంటారు అని వినిపించి వినిపించనట్టుగా అనుకుంటున్నారు, ఇలా మన భాగ్యనగరం, రియల్ మాఫియాలు గత ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం నల్ల సంచిలకు అలవాటుపడ్డ అధికారుల కారణంగా భాగ్యనగరం కాంక్రీట్ జంగల్ గా మారింది మారుతునే ఉంది.. ఇలాగే మీ మండల కేంద్రాల్లో డివిజన్లో మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ స్థలాలు, ట్రస్ట్ భూములు, వెంచర్లుగాను కాంక్రీట్ జంగల్ గా మారకముందే జాగ్రత్త పడండి, అక్రమార్కుల కంటే మన పన్నులతో జీతాలు తీసుకుంటూ అక్రమార్కులకు వేనుదండగా నిలిచే.. ఉదాహరణకు చెప్పబడ్డ ఇన్నయ్య షనైయ్యలు, లాంటి వారే ఈ వ్యవస్థకు ప్రమాదకరం.. లాంటివే నా దృష్టికి వచ్చిన కొన్ని నిర్మాణాల పట్ల ఫిర్యాదు చెయ్యడం జరిగింది, దాని పూర్తి వివరాలు ఇలా శేరిలింగంపల్లి చందానగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 21, పరిధిలో గల మాదాపూర్, చందా నాయక్, తండ సర్వే ఆఫ్ ఇండియా కాలనీ, అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, లోని గురుకుల ట్రస్ట్ భూముల్లో సుప్రీంకోర్టు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని తీర్పు ఇచ్చింది అక్రమార్కులు సుప్రీంకోర్టు తీర్పును కాలరాస్తూ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మార్చారు ఇక్కడ నిర్మించే ఏ ఒక్క నిర్మాణానికి అవసరమైన సెట్ బ్యాక్స్ ఉండవు, 200, గజాల నుండి 300,400,500, గజాలలో ఆకాశం మే హద్దుగా ఐదు నుంచి ఏడు అంతస్తుల వరకు ఆకాశ హరమ్యాలు నిర్మిస్తున్నారు,, ఆ ప్రాంతంలో పరిమితులకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలను చూస్తుంటే టౌన్ మార్నింగ్ అధికారులు కళ్ళు మూసుకుని పని చేస్తున్నారా అనిపిస్తుంది నిర్మాణ విధానాన్ని పరివేక్షించాల్సిన చైర్మన్ తన సహ ఉద్యోగి ని అవినీతి నిరోధక శాఖ, ఏంటి కరప్షన్ బ్యూరో, ద్వారా విచారణ జరిపించాలి, అని అనిపిస్తుంది,

## బీజేపీ ఆధ్వర్యంలో గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం అర్హులైన పేదలందరికి అమలు చేయాలి...



రామగుండం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : బీజేపీ ఆధ్వర్యంలో గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం అర్హులైన పేదలందరికి అమలు చేయాలని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. గత సంవత్సరం 2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు హామీ ఇవ్వడం జరిగిందని ,అందులో భాగంగా గృహజ్యోతి, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఇస్తామని హామీఇచ్చారు. కానీ ఇప్పటి వరకు యాభై శాతం వరకు ఉచిత విద్యుత్ ఇవ్వలేదని మున్సిపల్ కార్యాలయంలో మూడు నెలల క్రితం కంప్యూటర్స్ లో సరిచేస్తున్నామని చెప్పి, అప్లికేషన్లు తీసుకొని ఇప్పుడు అధికారులు స్పందిస్తాలేరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైట్ మూసివేసిందని చెప్తున్నారని దీనిపై కమిషనర్ చొరవ తీసుకొని గృహ జ్యోతి( ఉచిత విద్యుత్) అర్హులైన లబ్ధిదారులకు ఇచ్చేలా సంబంధిత అధికారులతో సంప్రదించి, పేద ప్రజలకు ఈ పథకం అందేలా తగు చర్యలు తీసుకోవాలని సంబధిత మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీజేపీ నాయకురాలు మాతంగి రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మామిడి రాజేష్ ,కొమ్మ శ్రీనివాస్ ,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్ ,అడ్డూరి రాజేష్, నాయకులు కుమ్మరి మల్లేష్, సల్ల వేణు రెడ్డి, వడ్డేపల్లి సదానందం, దుబ్బసి లక్ష్మణ్, బొల్ల మోహన్, వెంకటేశ్వరరావు, ఉప్పరి మల్లమ్మ, స్వరూప, లక్ష్మి,దుర్గమ్మ పాల్గొన్నారు.

## మెదడువాపు టీకాలపై అవగాహన కల్పిస్తూన కార్పొరేటర్,,



శేరిలింగంపల్లి నియోజకవర్గం,ఆగస్టు 21 జనం రిపోర్టర్ : 124 డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ ఆఫీస్ లో జపనీస్ ఎన్సెఫాలిటిస్ (జెఇ)కి వ్యతిరేకంగా మెదడు వాపు వ్యాధి రాకుండా పిల్లలకు టీకాలు వేస్తున్న కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హాజరై టీకాలు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతిఒక్కరికి తప్పనిసరిగా టీకా వేయించాలని అన్నారు మెదడు వాపు వ్యాధి దరిచేరకుండా రక్షించే ఈ జెఇ టికాను తల్లిదండ్రులు అందరూ అశ్రద్ధ చేయకుండా వారి పిల్లలకు అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సమ్మారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రవి కుమార్, ఆశా వర్కర్స్, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు..

## కేరళ వరద బాధితులకు వైద్య సహాయం,,



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : వయనాడ్ బాధితులకు ఔషదాలు అందజేయటం అభినందనీయం.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, స్వామి వివేకానంద మెడికల్ మిషన్ ద్వారా కేరళ రాష్ట్రం వాయానాడ్ ప్రాంతం వరద బాధితులకు వైద్య సహాయం అందిస్తున్న వైద్య బృందనికి స్వామి వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు నందనం విష్ణు దత్త్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సమక్షంలో ఔషాదాలు పంపడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద యూత్ ను ,విష్ణును ,తమ వంతు సహాయం అందించిన త్రివేణి విద్య సంస్థలు మరియు శ్రీ లేపాక్షి కళాశాల యాజ్యమాన్యాలను అభినందించారు, మన దేశం లో ఎలాంటి విపత్తు సంభవించిన అందరూ సహాయం చేసి అండగా నిలవాలని మన దేశం మన ప్రజలు అనే భావన అందరికీ కలిగేలా ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ మౌమీత పై జరిగిన దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వొత్తుల నిరసన తెలిపిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి ఆగస్టు 21 జనం రిపోర్టర్ : కలకత్తాలో ట్రైనీ మహిళా డాక్టర్ మౌమిత పై జరిగిన దాడిని ఖండిస్తూ ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం జగదాంబ అమ్మవారి గుడి నుంచి ఎస్సీ కాలనీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ జరిపి, నివాళులు అర్పించి, మండల కేంద్రం లో మానవహారంతో నినాదాల తో నిరాశ తెలిపిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ కార్యక్రమం లో పార్టీలకు అతీతంగా.. అన్ని పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘాలు, సంఘసంస్కర్తలు, వైద్యులు, లాయర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు,ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా వారు పాల్గొన్నారు...




## మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభ

### రాజవొమ్మంగి సర్పంచ్ రమణీ ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, ఆగస్టు 21 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులుపై సంబంధిత అధికారులతో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,సర్పంచ్ రమణీ తెలియజేశారు ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు 23 వ తేదీన రాజవొమ్మంగిలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పనులుపై గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండలంలో అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు ప్రతి ఒక్కరు మన గ్రామాల్లో వీధి రోడ్లు పుంత రోడ్లు డ్రైనేజీలు తదితర సమస్యలు మరియు ముఖ్యంగా స్మశాన వాటికలు శుభ్రంపర్చుకోవడానికి,మెటల్ రోడ్లు,సిసి రోడ్లు ఒక ఊరు నుంచి ఇంకో ఊరికి లింక్ రోడ్లు తదితర అంశాలపై గ్రామసభలు జరుగుతాయని తెలిపారు ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రజలు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామసభకు దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు అలాగే 23 వ తేదీ శుక్రవారం రాజవొమ్మంగిలో జరిగే గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను పంచాయతీ ప్రజలు తెలియపర్చాలన్నారు

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 21 జనం రిపోర్టర్ : ఆర్థిక ఇబ్బందులను తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనపర్తి జిల్లా అమరచింత మండలం సింగంపేట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన విష్ణు గౌడ్ (38) వృత్తిరీత్యా లారీ డ్రైవర్ గత రెండేళ్లుగా లారీ డ్రైవర్ వృత్తిని మానివేసి గ్రామంలోని వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఇటీవలే ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ ఇంట్లో తరచూ గొడవలు జరిగేవని కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం ఉరి బయట ఉన్న ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా మృతునికి భార్య భార్గవి తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ వర్తింపచ జేయాలి

### -నేడు మక్తల్ పట్టణంలో ధర్నా

### -బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్



ఆగస్టు 21 జనం రిపోర్టర్ : అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆత్మకూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 40% కూడా రుణమాఫీ చేయలేదని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు భక్తుల పట్టణంలో భారీ ధర్నా చేపటనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలనుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తల్లి రావాలని ఆయన కోరారు.

## గంగనగర్ ఎన్టిపిసిలో ఇల్లు కోల్పోయిన వారికి సెప్టెంబర్ మొదటి వారంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి పట్టాలు ఇస్తాం....

### -మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం...

### -అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం చేస్తాం....

### -ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ....



రామగుండం ఆగస్టు 21 జనం రిపోర్టర్ :సిపిఎం పార్టీ పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం క్యాంప్ కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కి కలిసి క్యాంప్ ఆఫీస్ లో వినతిపత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి ఏ మహేశ్వరి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయం లో భాగంగా సిపిఎం పార్టీ వేయించిన ఇండ్లలో కొన్ని ఇండ్లు తీసివేయాల్సి వస్తుందని, అందుకు సహకరించాలని సిపిఎం నాయకత్వాన్ని కోరడంతో వారు మంచి మనసుతో ఆలోచించి, సహకరించినందుకు పార్టీ నాయకత్వానికి పేదలకు ధన్యవాదాలు తెలిపారు. నా మాట మీద గౌరవంతో నమ్మకంతో, విశ్వాసంతో మీరు అభివృద్ధి కోసం ఎలా సహకరిస్తారో అదే విధంగా నేను గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సెప్టెంబర్ మొదటి వారంలో ఇల్లు కోల్పోయిన వారికి మరొక చోట ఇంటి స్థలాలు ఇస్తామని, నేనే స్థలాలను చదివిచ్చేసి లేఅవుట్ లాగా చేసి ఇస్తాము ఇంటి పట్టాలు ఇస్తామని రోడ్డు, కరెంటు, మంచినీళ్లు, కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్జీ 1 గోదావరిఖని సింగరేణి వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్...



రామగుండం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : బుధవారం సింగరేణి కాలరీస్ కంపెనీ సంస్థ ఆధ్వర్యంలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ , సింగరేణి సిఎండి బలరాం నాయక్ లతో కలిసి పాల్గొని మాట్లాడుతూ, పర్యావరణ పరరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా మొక్కలు నాటాలని ,స్వయంగా సింగరేణి సిఎండి 80 వేల పైగా మొక్కలు నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ గా అవార్డ్ పొందిన విషయం గుర్తు చేశారు, అలాగే కార్మికుల లాభాల వాట విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వచ్చే నెలలో వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు , లింగాపూర్ మేడిపల్లి ఓసిపి ఫోర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి వారి యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలి,లింగాపూర్ గ్రామస్తులు డంపింగ్ యార్డ్ అతి సమీపంలో ఉండడం వలన వర్షానికి డంపింగ్ యార్డ్ నుండి వచ్చిన వరద నీళ్లు ఇంట్లోకి చేరే దుర్వాసన వెదజల్లుతూ, గోడలు తడిసి ఇల్లు గోడలు కూలిపోవచ్చు అని , ప్రాణహని కూడా జరిగే సందర్భం ఉంది కాబట్టి పూర్తిస్థాయిలో లింగాపూర్ నివాసతులకు అండగా నిలబడాలి, హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేయాలనీ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సిఎండి కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్ ,మాజీ కార్పొరేటర్, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు రేపల్లెలో నల్ల బ్యాడ్జీలతో నిరసన.



బాపట్ల జిల్లా రేపల్లె ఆగస్టు 21 జనం రిపోర్టర్ : ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ నిరసనగా రేపల్లె పట్టణములోని ఇసుకపల్లి 15, 17, వార్డుల అంబేద్కర్ యువజన సంఘాలు, ఓల్డ్ టౌన్ లోని 5వ వార్డుకు చెందిన అంబేద్కర్ దళిత యువజన సంఘాల నాయకులు, మాల మహానాడు నాయకులు, ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించి తాలూకా ఆఫీస్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. బుధవారం భారత్ బంద్కు పలు దళిత సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు రేపల్లెలో బందు ప్రభావం ఎక్కడ కనిపించలేదు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, యధావిధిగా పనిచేశాయి. బస్టాండ్ మెయిన్ బజార్ సెంటర్లో దుకాణా దారులు తమ వ్యాపారాలు చేసుకున్నారు. రేపల్లెలో పరిసర గ్రామాలలో ఎక్కడ బంద్ ప్రభావం కనిపించలేదు. కేవలం నల్లబ్యాడ్జీలు ధరించి దళిత సంఘాలు మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పట్టణంలో ద్విచక్ర వాహనాలు పై ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అయితే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, పాఠశాలలు మూతపడ్డాయి . ఈ కార్యక్రమంలో కర్ర రాము, కర్ర రమేష్, చాటరగడ్డ కుమార్, తోడేటి నాగబాబు, బొల్లెద్దు గంటయ్య, తోడేటి రామయ్య, దాసి కృష్ణ, అమర్తలూరి చంటి, అమర్తలు రవీంద్ర, కర్ర మరియు దాస్, కంచర్ల జున్ను, కంచర్ల మున్నా, పెనుమాక నాగరాజు, పెనుమాక తేజ, చేబ్రోలు భాగ్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## శారదా ఐటిఐ కళాశాలలో పీఎం కెవివై పథకం కింద ఉత్తీర్ణులైన 102 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రధానోత్సవము



బాపట్ల జిల్లా రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చే ప్రతిష్టాత్మకంగా జారీ చేయబడిన పథకము పి యం కె వి వై(ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం). ఈ పథకమునకు బాపట్ల జిల్లాలో రేపల్లె లో గల శారద ఐటిఐ కళాశాల ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు ఈ శారద ఐటిఐ కళాశాల నందు 3 కోర్సులు కు గాను 105 మంది విద్యార్థులకు ఉచితంగా 3 నెలల పాటు ట్రైనింగ్ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా పరీక్షలు నిర్వహించి పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడమైనది. ఈ 105 మంది విద్యార్థులలో 102 మంది అభ్యర్థులు 98% పాస్ అవ్వడం జరిగింది. పాస్ ఐన వారికి సర్టిఫికెట్లు ప్రధానోత్సవం మంగళవారం శారద ఐటిఐ కళాశాల నందు కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమునకు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ బడికి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు బాపట్ల జిల్లా కన్వీనర్ సుధాకర్ బాబు విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పరిశా వెంక టేశ్వరావు , రిటైర్డ్ ఎస్సై చెన్ను నాగమల్లేశ్వరరావు ,కళాశాల, కళాశాల ప్రిన్సిపల్ బడుగు జోష్ణ కళాశాల అధ్యాపకులు మేరుగ నాగేశ్వరావు , మండే ప్రసాద్ హరీష్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు



## విద్యార్థులు మత్తు పదార్థాలకు ఈవ్ టీజింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదివే లక్ష్యంగా కలిగి ఉండాలి

### రేపల్లె కోర్టు పారా లీగల్ వాలంటీర్లు విద్యార్థులకు ఉద్బోధ




బాపట్ల జిల్లా రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గంజాయి సిగిరెట్ మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదివే లక్ష్యంగా ఎంచుకొని చదువులో రాణించాలని రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు ఆర్ శ్రీనివాసరావు అన్నారు రేపల్లె ఓల్డ్ టౌన్ లోని మున్సిపల్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం పుల్లారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని చట్టరీత్యా నేరమన్నారు ఆడపిల్లల ను వేధించడం ఈవిటీజింగ్ చేయడం నేరమని దీనివలన ఫోక్సు చట్టం అమలు అవుతుందని ఒకసారి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదైతే జీవితాంతం చదువుకు ఉద్యోగాలకు దూరం కావలసి వస్తుందని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు పారా లీగల్ వాలంటీర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టు మండల న్యాయస్థాన పరిధి అమలు చేస్తున్న చట్టాలు వాటి వలన కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు సయ్యద్ తాహిర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు చట్టాలు గురించి తెలుసుకోవాలి తప్ప సమస్యలు కొని తెచ్చుకోవద్దని దానివలన చాలా సమస్యలు ఏర్పడతాయని విద్యార్థులకు ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ చిన..యానాదిరావు కోర్టు అధికారి ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## భోజన ప్రియులతో కలకల్లాడుతున్న రేపల్లెలోని అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ రేపల్లెలో అంబేద్కర్ పార్కులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన గానిసత్య ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించబడింది అప్పటినుండి ఉదయం సాయంత్రం వేళల్లో భోజన ప్రియులతో అన్న క్యాంటీన్ కలకల్లాడుతూ ఉంది ఐదు రూపాయలకు టిఫిన్ భోజనం రెండు పూటలా అందజేస్తూ ఉండడంతో భోజనం చేయడానికి వచ్చే వారితో అన్న క్యాంటీన్ బారులు తీరి ఉంది భోజనం చేసినవారు నాణ్యత గల భోజనం అందిస్తున్నారంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు గత ఐదు సంవత్సరాలుగా మూతపడిన అన్న క్యాంటీన్ తిరిగి 16వ తేదీన ప్రారంభం కావడంతో పేద మధ్యతరగతి ప్రజలు ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు ఇతర చిన్న సన్నకారు వృత్తి పనివారు అన్న క్యాంటీన్ కు వచ్చి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఇదేవిధంగా అన్నము కూరలు ఇతర మెనూ ఉదయం సాయంత్రం వేళల్లో సక్రమంగా అందించాలని భోజన ప్రియులు నిర్వాహకులను కోరుతున్నారు



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం పైన విద్యుత్ బల్బులు

### దేదీప్యమానంగా వెలిగే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలి



బాపట్ల జిల్లా రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** రేపల్లె పట్టణ నడిబొడ్డులోని తాలూకా ఆఫీస్ ఎదుట ప్రధాన రహదారిపై ఉన్న భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం పైన రేపల్లె పురపాలక శాఖ అధికారులు విద్యుత్తు స్తంభంపై నాలుగు ఎల్ఈడి బల్బులతో నిర్మాణం చేపట్టారు. అయితే కేవలం ఒక్క బలుపు మాత్రమే వెలుగుతోంది. మిగిలిన మూడు బల్బులు వెలగకపోవటంతో ఈ ప్రాంతమంతా చీకటిమయం గా ఉంది. ఇక్కడే అన్ని ప్రభుత్వ లయాలతో పాటు న్యాయస్థానం పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్ కు, అధికారులకు పాలకులకు విన్నవించినప్పటికీ స్పందించకపోవడం శోచనీయం అంబేద్కర్ విగ్రహం పైన అన్ని విద్యుత్ బల్బులు వెలిగే విధంగా మున్సిపల్ అధికారులు పాలకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే జీవోను రద్దు చేయాలి

రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న సిఆర్జెడ్ చట్టాన్ని వెనక్కు తీసుకునేవరకు మత్స్య కార్మికులు ఐక్యంగా దు ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగాంజనేయులు పిలుపు నిచ్చారు. రేపల్లె లోని రింగ్ రోడ్డు సెంటర్లో బుధవారం మత్స్య కార్మికుల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సముద్ర తీర వెంబడి 500మీటర్ల వరకు ఉన్న భూమిలో మత్స్య కార్మికులు జీవనోపాధి కోసం మడ అడవుల పెంపకం, రొయ్యల, చేపల చెరువులను ఏర్పాటు చేసుకుని బతుకు సాగించడం జరుగుతుందని ఆయన చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోస్టల్ రెగ్యులేషన్ జోన్ పేరుతో కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ 50 మీటర్లకు కుదించి మత్స్య కార్మికుల జీవనోపాధికి విఘాతం కల్గిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో ఎ.పి. చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు జి. మల్లేశ్వరమ్మ, రజక వృత్తిదారుల సంఘ నాయకులు కె.సుబ్బారావు, మత్స్య కార్మిక నాయకులు విశ్వనాధ్ పల్లి వీర రాఘవయ్య, కొక్కిలగడ్డ వెంకటేశ్వరరావు, కర్రి వెంకటేశ్వరరావు,మత్స్య మహిళ పొదుపు సంఘం సొసైటీ అధ్యక్షురాలు శివ నాగేశ్వరి, చిప్పల వీర రాఘవయ్య, క్షౌర వృత్తి దారుల సంఘనాయకులు కొడాలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ బిల్లు పై బఘుమన్న ఎస్సీ వర్గాలు

రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలనిలి కోరుతూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలులి ఇచ్చిన భారత్ బంద్‌లి పిలుపులో భాగంగా బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండల కేంద్రంలి లో అంబేద్కర్ యువజన సంఘాలు వివిధ రాజకీయ పార్టీలకు చెందినటువంటి ప్రతినిధులులి బంద్ కార్యక్రమం నిర్వహించారు. , ప్రభుత్వ కార్యాలయాలు స్కూళ్లను వ్యాపార సంస్థలను మూసి వేయించారులి. నిసన కార్యక్రమాన్ని న్యాయవాది కర్రా ప్రతాప్ సీనియర్ దళిత నాయకులు తురిమెళ్ళ శ్రీధర్ బడుగు విజయేంద్రపాల్ దళిత రాజ్యం అధ్యక్షులు జాలాది మోజెస్ కార్యదర్శి పెరికల మురళి జై భీమ్ యాక్సెస్ జస్టిస్ జిల్లా కన్వీనర్ గురిందపల్లి సిద్ధార్థలి లు సమన్వయం చేసి బంద్ ను చెరుకుపల్లిలి లో విజయవంతం చేశారు. బందు కు మద్దతుగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య రేపల్లె నియోజకవర్గ కార్యదర్శి పంతగాని నాగేశ్వరరావు రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబురావు పార్టీ నాయకులు కొచ్చర్ల వినయ్ రాజులి లు పాల్గొన్నారు...

## నిజాంపట్నం లో ఎస్సీ వర్గీకరణకు భారత్ బంద్ కు స్పందన కరువు




రేపల్లె **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** నిజాంపట్నం మండలంలో భారత్ బంద్ కి స్పందన లేకపోవడం ఆశ్చర్యకరంలి ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ ఈరోజు 21వ తేదీ బుధవారం భారత్ బంద్ కు దేశవ్యాప్తంగా ఉన్న పలు దళిత సంఘాలు, సేవా సంస్థలు ఇచ్చిన పిలుపుమేరకు దీనిలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బంద్ పాటిస్తున్నారు. అయితే నిజాంపట్నం మండలంలో బంద్ ఛాయలు ఎక్కడా కనబడటం లేదు ఎప్పటిలాగే వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి, బస్టాండ్ మరియు మెయిన్ బజార్ సెంటర్లో దుకాణాలు తెలిసి తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఈ గ్రామానికి రిజర్వేషన్లు అవసరం లేదా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. రాజకీయంగా పదవులకు మాత్రం ముందుకొచ్చి పెత్తనం చాలాయించే వీరితోపాటు నిజాంపట్నం పంచాయితీలో 6 ఎస్సీ మాల సామాజిక వర్గ గ్రామాలు ఉన్నాయి. ఏ ఒక్కరికి రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బంద్ చెయ్యాలన్నా ఆలోచన కూడా రాకపోవడం విశేషం మనకోసం కాకపోయినా భావితరాల భవిష్యత్తు కోసం మన హక్కులను సాధించుకుందామంటూ పలువురు విద్యావేత్తలు అంటున్నారు.

## ఆగస్టు 22న.నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చా కార్యక్రమ నిర్వహణ....

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఆగస్టు 22న. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై, చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై జిల్లాలోని రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ( రిటైర్డ్‌సర్వీస్) లతో చర్చా కార్యక్రమాన్ని ఆగస్టు 22న సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని, ఈ చర్చా కార్యక్రమంలో వచ్చిన సూచనలు, సలహాలు రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మేధావులు, నిపుణులు ఆగస్టు 22న సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై, నిర్వహించే చర్చ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సూచనలు సలహాలు అందజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## గ్రామపంచాయితీలలో గ్రామసభలు



వి.ఆర్.పురం **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పంచాయితీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రివర్యులు డిప్యూటీ సి.యం పవన్ కళ్యాణ్, డైరెక్టర్ కృష్ణ తేజ మైలవరపు, ఆదేశాలు ద్వారా 23 ఆగస్టు 2024 నాడు మండలం లోని అన్ని గ్రామ పంచాయితీల గ్రామసభలు నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. ఫణింద్ర బుధవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేసినారు ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంద పనుల జాబితాను 46 గా గుర్తించి వాటిని గ్రామసభలో పనులను రైతులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఏకమై గ్రామ సభలో సర్పంచ్, గ్రామ ప్రజలు సమక్షంలో తీర్మానం చేయించి పనుల జాబితాను తీసుకోవాలని. వీటిని పంచాయితీ కార్యదర్శి తమయొక్క మొబైల్ ఫోన్ ద్వారా, గుర్తించిన పనులను గ్రామసభ ఫోటోలను ప్రభుత్వం నిర్దేశించిన యాఫ్ ద్వారా అప్ లోడ్ చేయాలని ఈ యొక్క గ్రామసభలను సమర్ధవంతంగా నిర్వహించటానికి ప్రతీ గ్రామపంచాయితీకి ఒక నోడల ఆఫీసర్ ను నియమించటం జరిగినదని ఈ సభలకు పంచాయితీ సెక్రటరీ కన్వీనర్ గా ఉంటూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్, పి.ఆర్ ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, ఉద్యానవన శాఖ, సచివాలయం సిబ్బంది సమన్వయముతో సమావేశం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సి వర్గీకరణ కు మేము వ్యతిరేకం



వి.ఆర్.పురం**ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఎస్సీ వర్గీకరణ కు మేము వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాచర్ల గంగులు,మాచర్ల ప్రవీణ్ కుమార్,గోలి వికాస్ ఉద్ఘాటించారు. దేశవ్యాప్తంగా భారత్ బంద్ పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో రేఖపల్లి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి విద్యాలయాలయాలు, కళాశాల లోకి వెళ్లి బందుకు సహకరించాలని వినతి పత్రాలు అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆగస్టు 1న రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో ఐదుగురుతో కూడిన ధర్మాసనం ఎస్సీ ఎస్టీల ఉపకులాల వర్గీకరణ సాధ్యం కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తీర్పించిందని గుర్తు చేశారు. ఇది ముమ్మాటికి సుప్రీంకోర్టు తీర్పుగా మేము భావిస్తాలేమని ఇది కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్ర పూరిత తీర్పు గా భావిస్తున్నామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా భారత్ బంద్ ను స్వచ్ఛందంగా ఆర్టీసీ, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు, వ్యాపార సముదాయాలను బందు కు మద్దతు తెలియజేశాయని రానున్న రోజుల్లో దళితుల ఐక్యత కోసం ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఎస్సి వర్గీకరణ సమస్యలు లేకుండా చేస్తామని అన్నదమ్ముల్లా కలిసినటువంటి దళితులను వర్గీకరణ పేరుతో విడదీసే రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు మా న్యాయమైన రాజ్యాంగ పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీమల రంజిత్, మాచర్ల రాజు, వరక రాజేంద్ర,పెదపెట్ల ఆనంద్,ముత్యాల రావు, పాల్గోన్నారు.

## సారా బట్టిని ధ్వంసం చేసిన పోలీసులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు శివారున అక్రమంగా నిర్వహిస్తున్న సారా బట్టిపై బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. జె. కొత్తూరు శివారున అక్రమంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. డ్రమ్ములలో నిలవ ఉంచిన 600 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు.సారా తయారీ సామాగ్రిని ద్వంసం చేసి, సారా తయారీకి పాల్పడుతున్న గూడూపు వెంకటరమణ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు...

## ఏలేశ్వరంలో భారత్ బంద్ సంపూర్ణం

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరిగిన భారత్ బంద్




ఏలేశ్వరం, **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరిగిన భారత్ బంద్ ఏలేశ్వరంలో ప్రశాంతంగా సాగింది ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణ అమలకు సుప్రీం కోర్ట్ ద్వారా రంగం సిద్ధం కావడంతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బుధవారం దేశవ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చింది ఈ మేరకు ఎస్సీలలో పలు సంఘాల ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో బంధు చేపట్టగా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వ్యాపార రంగాలు స్వచ్ఛందంగానే భారత్ బందుకు సహకరించడంతో ప్రశాంతంగా సాగింది. ఈ మేరకు ఉదయం నుంచి ఆందోళనకారులు స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో రాస్తారోకోలు, ర్యాలీలు చేస్తూ ఆందోళనలు చేపట్టారు. అనంతరం ఎర్రవరం జాతీయ రహదారి నిర్బంధించి పోలీసుల చొరవతో బంధు విరమింప చేశారు. ఎక్కడికక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు తన సిబ్బందితో బందోబస్తు చేయగా ప్రత్తిపాడు సిఐ ఎం శేఖర్ బాబు పర్యవేక్షించారు. ఈ మేరకు ఏలేశ్వరంలో బంద్ ప్రశాంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల క్వారీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కుప్పుల నాగభూషణం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బోండు వీరబాబు, గునుపల్లి కొండబాబు, ఉప్పటిలాజరు బాబు, బత్తిని శ్రీనివాసు, కోణాల వెంకటరమణ నూకతాటి సతీష్,రాయుడు చిన్న, కాకర వెంకట్రావు, సిరిపురం సర్పంచ్ నూకరాజు, లింగంపర్తి జై భీమ్ యూత్, ఏలేశ్వరం జై భీమ్ యువజన సంఘలు, మండలంలోని తిరుమలి, సిరిపురం, బద్రవరం, లింగంపర్తి, పేరవరం, రమణయ్యపేట, తూర్పు లక్ష్మీపురం గ్రామాల మాల మహానాడు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## దళితుల మధ్య చిచ్చుపెట్టారు

### –ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మాల..!!

### –ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ నిరసిస్తూ భారత్ బంద్..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక షాద్నగర్ నియోజకవర్గం కేంద్రంలో తలపెట్టిన భారత్ బంద్ ఆందోళననుషాద్నగర్ షాద్ నగర్ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి సభ్యులు, వారి యొక్క మనోభావాలు దెబ్బ తింటున్నట్టు, రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ హక్కులను కాలరాస్తూ, ఆగస్టు1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ, ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎస్సీల ఐక్యత వర్ధిల్లాలని, ఎప్పుడైనా ఇసిల వర్గీకరణ చేస్తూ ఇలాంటి నిర్ణయాలు తప్పుడు నిర్ణయాలు చేయడం వల్ల ఎస్సీలలో ఐక్యత కోల్పోతామని, ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మాల ఆరోపించారు, అలాగే భారత్ బంద్ 21వ తేదీ తలపెట్టిన బందును, స్థానిక శబ్దాలు నియోజకవర్గం లో ఆరు మండలాల సంబంధించిన మాల నాయకులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై, వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేశారు, అన్నదమ్ముల్లా కలిసి ఉండాల్సిన ఎస్సి సమాజం మధ్య వర్గీకరణ ఎబీసీడి చేయడంతో ఐక్యత కోల్పోతామని, ఎస్సీ వరణ పోరాట సమితి సంఘం సభ్యులు ఆరోపించారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, కేవలం ఎస్సీలు ఐక్యంగా పోరాటం చేసి రాజ్యాధికారం సాధించుకోమని తెలిపిన అంబేద్కర్, ఆశయాలకు తూట్లు పొడుస్తూ, ఎస్సి ఎబీసీడి వర్గీకరణ ఒకటో తారీఖున ఇచ్చిన సుప్రీం తీర్పును నిరసిస్తూ, ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున, షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో బందు నిర్వహించడం జరిగింది, ఎస్సీ వర్గీకరణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మాల మాట్లాడుతూ, ఎస్సీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే ఉద్దేశం ఏమైనా ఉంటే, వర్గీకరణ విషయంపై పూర్తి సమాచారాన్ని అందజేయాలని తెలిపారు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ఏడుగురు ఏడుగురు జడ్జీలతో ఏర్పాటు చేసిన బెంచ్ ఇచ్చిన తీర్పును నిరసిస్తూ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుంది, ఈ తీర్పును సుప్రీంకోర్టు పునః పరిశీలన చేసి,ఎస్సీ సమాజంలో ఉన్న రుగ్మతలను, వారి యొక్క వెనుక వెనుకబాటుతనాన్ని గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహేష్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు, సవాల్ల వినోద్, సవాల్ల రామ చంద్రయ్య, తదితరులు పెద్ద ఎత్తున హాజరై భారత్ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది..

# జగ్గంపేట దళిత జేపీసీ ఆధ్వర్యంలో భారత్ బంద్ సంపూర్ణం




కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : వర్గీకరణ కు వ్యతిరేకంగా.. దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ జరిగినది జగ్గంపేట ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మూసి వేయించడం జరిగింది. ఆందోళనకారులు బస్టాండ్ ఎదురుగా నిరసన ప్రదర్శించి జగ్గంపేట గోకవరం కాకినాడ రోడ్లలో ఉన్న షాపులు మూసి వేయించినారు. పురవీధులలో కలిసి ఉంటే ముద్దు వర్గీకరణ వద్దు అని నినాదాలు తో పురవీధులు తిరిగినారు . అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ చేయడం జరిగింది. వర్గీకరణ వద్దు.. రాజ్యాధికారం ముద్దు. దళిత జాతి ఐక్యత వర్ధిల్లాలి. విచ్ఛిన్నం వాదులు నశించాలి అంటూ నినాదాలు చేసారు.ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ మీద సుప్రీం కోర్ట్ ఇచ్చిన రాజ్యాంగం వ్యతిరేక తీర్పుఉపసంహరించికోవాలని. వర్గీకరణ అమలుకు ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలు తక్షణమే కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వంను నాయకులు డిమాండ్ చేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ బిఎస్పీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ సాదే నరేంద్రబాబు జై భీమ్రావు భారత్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ వల్లూరి సత్యానందం అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు జోడ చైతన్య డాక్టర్ బోయిడి సూరిబాబు మర్రి పృధ్వీరాజ్ గోనుపాటి రాజు సింగర్ల ఋషి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు-అభివృద్ధికి వేదికలు అంటున్న పాటంశెట్టి సూర్యచంద్ర



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్నారు మహాత్మా గాంధీజీ. గ్రామ పంచాయతీలలో ఆదాయ మార్గాలు లేక నిధులు కొరత తీవ్రంగా ఉన్నందున కనీసం పారిశుధ్య కార్యక్రమాలు కూడా నిర్వహించలేని దౌర్భాగ్య స్థితిలో ఉండడం చాలా బాధాకరం. గత ప్రభుత్వాలలో జరిగిన తప్పులను పార్టీలపరంగా ఒకరి మీద ఒకరు విమర్శించుకోవడం కంటే ప్రస్తుతం ప్రజలందరూ మన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం నినాదంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామంలోనూ ఆర్థిక సంపద సృష్టించుకోవడానికి ముందుకు రావడం ద్వారా ప్రభుత్వానికి అందరూ సహకరించాలని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. 23వ తేదీ శుక్రవారం నాడు అన్ని గ్రామాలలో గ్రామసభల ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులపై చర్చించి గ్రామసభ తీర్మానాలు చేయాలన్న పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు రాష్ట్రంలో ఉన్న 13,326 గ్రామ పంచాయతీలలో ఉన్న సుమారు లక్ష చెరువులలో, సుమారు కోటి మొక్కలు (కొబ్బరి, మామిడి, జీడి మామిడి మొదలగు) ఆదాయాన్ని ఇచ్చే పండ్ల మొక్కలు నాటాలని ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా ఐదు సంవత్సరాల తర్వాత గ్రామాలకు ఆదాయ వనరులు ఏర్పడతాయని ఈ కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా భావించి ప్రజలు అందరూ అన్ని గ్రామాలలో జరిగే గ్రామసభలలో పాల్గొనాలని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు.

# గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

## కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులకు వందరోజుల యాక్షన్ ప్లాన్



ఏలేశ్వరం,ఆగస్టు 21 జనం రిపోర్టర్ : కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులకు వందరోజుల యాక్షన్ ప్లాన్ పై ఆ శాఖ సిబ్బందికి అవగాహన సదస్సును స్థానిక నగర పంచాయతీ కార్యాలయం లో హౌసింగ్ కార్పొరేషన్ పెద్దాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి.ఆర్ గుప్తా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ శ్రీనివాసరావు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజులు యాక్షన్ ప్లాన్లు భాగంగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించుకునే గృహ నిర్మాణ లబ్ధిదారుల వద్దకు వెళ్లి తమ గృహాలు ఎంతవరకు నిర్మాణం స్థాయి వచ్చిందో ప్రత్యక్షంగా చూడాలని సిబ్బందికి వారు సూచించారు. ఇంకా ఎవరైనా గృహ నిర్మాణాలను నిలుపుదల చేసినట్లయితే వారికి సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, హౌసింగ్ ఇంచార్జి ఏ ఈ, డబ్ల్యూ ఏ ఎస్, ఎం ఈ పి ఏ, ఆర్.పి లు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ నిరసన....




రామగుండం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపుమేరకు భారత్ బంద్ లో భాగంగా జాతీయ మాల మహానాడు గోదావరిఖని చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఏర్పాటును నిరసిస్తూ చౌరస్తా లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మాలే మధు మాట్లాడుతూ, ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించి దళితులను బలహీన పరుస్తున్నారని అన్నారు. పేరుతో దళితులను అన్యాయం చేస్తున్నారన్నారు.ముఖ్య సలహాదారులు ఎరుకల లక్ష్మణరావు మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దళితులను గ్రూపులుగా వర్గీకరించి వారి ఐక్యతను బలహీనపరిచి, రాజ్యాధికారానికి దూరంగా ఉంచుతున్నామన్నారు. సామాజిక న్యాయానికి రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్టల వెంకటేష్ ,కార్పొరేషన్ అధ్యక్షులు మాలే మధు, ప్రధాన కార్యదర్శి నంది నాగేశ్వరరావు ,ఎరుకల లింగమూర్తి, నూకాల మొండయ్య, దాసరి రామస్వామి ,దాసరి రమేష్, దాసరి కృష్ణయ్య ,దిగుట్ల మల్లయ్య ,మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎరుకల రాజకిషోర్ ,దీపక్ సుధీర్, ఎరుకల నాగరాజు ,బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

## ప్రజా ఆరోగ్యం పై కష్టపడి పనిచేస్తున్న వైద్యులకు రక్షణ కరువైంది




ఏలేశ్వరం, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : కోల్కత్తాలో మహిళా వైద్యురాలిపై జరిగిన మారణకాండకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఏలేశ్వరం మండలం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్థానిక బాలాజీ సెంటర్ వద్ద నిరసన గళాన్ని విప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తూ ప్రజా ఆరోగ్యం పై కష్టపడి పనిచేస్తున్న వైద్యులకు రక్షణ లేదని వారు వాపోయారు. 36 గంటలు నిర్విరామంగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న మహిళ వైద్యురాలు పై జరిపిన మారణకాండ కు కారణమైన దోషులను బహిరంగ ఉరి తీయాలని వారి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కె.భాగ్య జ్యోతి, జి. శారద, ఎస్. సంజీవి, జె. సోమరాజు, ఎం. రాంబాబు, ఎస్. రాజశేఖర్, బి.వి. మోహనరావు, ఎస్. గణపతి రావు, బి. సుమలత, కె. దేవదేవి, శిష్టా మూర్తి, ఎం. వెంకట జ్యోతి, ఎం. ఇంద్రాణి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఇత్తడి నీ పుత్తడిగా చూపి మోసం చేసిన కేటుగాళ్లు.

## నర్వ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



నర్వ ఆగస్టు 21 జనం రిపోర్టర్ : తక్కువ ధరకే బంగారం కొని ఆ తర్వాత కొన్నది నకిలీ బంగారం అని తెలిసి మోసపోయిన సంఘటన నారాయణపేట జిల్లా నర్వ మండలం నాగిరెడ్డిపల్లిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నారాయణపేట జిల్లా నర్వ మండలం నాగిరెడ్డిపల్లి కి చెందిన పెద్ద బాల్రెడ్డిని అదే గ్రామానికి చెందిన రామంజి, వెంకటేష్అనే ఇద్దరు వ్యక్తులు తమకు తెలిసిన వ్యక్తులతో బంగారం ఉందని తక్కువ ధరకే ఇస్తారని నమ్మించడంతో బాల్ రెడ్డి 12 లక్షలు అప్పు చేసి కొనడానికి సిద్ధమయ్యాడు. ఆ ఇద్దరు వ్యక్తులు బాల్రెడ్డిని అనంతపురం జిల్లా కదిరి మండలం కొక్కంటి గ్రామానికి సమీపంలో నిర్మానుషంగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి



కొంతమంది కొత్త వ్యక్తులతో దాదాపు రెండు కేజీల బంగారాన్ని 12 లక్షలకు కొనుగోలు చేయించారు. బాల్ రెడ్డి తమ గ్రామానికి వచ్చి కొన్న బంగారాన్ని నగల దుకాణంలో పరీక్షించగా నకిలీ బంగారమని తెలిసింది. దీంతో తమ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై నర్వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నెల రోజులు గడిచిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాల్ రెడ్డి తెలిపారు. అప్పు చేసి నకిలీ బంగారం కొని మోసపోయానని బాధితుడు లబోదిబ్బమంటున్నాడు. బంగారం పేరుతో మోసం చేసిన కేటుగాళ్లను పోలీసులు పట్టుకొని తమకు న్యాయం చేయాలని బాధితుడు బాల్రెడ్డి కోరుతున్నాడు.

# అనాధ ఆశ్రమంలో విద్యార్థుల మృతికి కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.




కాకినాడ జిల్లా, జగ్గంపేట,ఆగస్టు 21 జనం రిపోర్టర్ : అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం పరిశుద్ధాత్మ అగ్నిస్తుతి ఆరాధన ట్రస్ట్ (పాసా ) అనాధాశ్రమంలో ఫుడ్ పాయిజన్ అయ్యి ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. వారు మరణానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు జగ్గంపేట విలేకరులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులు వాంతులు, వీరేశనాలతో బాధపడుతుంటే ఆ సంస్థ నిర్వాహకుడు హాస్పిటల్ కి తీసుకెళ్లి వెంటనే తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పజెప్పి చేతులు దులిపేసుకున్నారని, అలా చేయడం వల్లే ఈ ఘటన జరిగిందని ఆయన తెలిపారు. అక్కడినుంచి తీసుకురాకుండా ఆస్పత్రిలోనే ఉంచితే బ్రతికే వారని,కేవలం నిర్వాహకుడు నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని, అలాగే ఈ ఘటనలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి ఉందని అభిప్రాయపడ్డారు. అనాధాశ్రమంలో కలుషిత ఆహారం తిని ఇంకా 21 మంది గిరిజన విద్యార్థులు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే అధికారులు స్పందిస్తున్నారు తప్ప మిగతా సమయాల్లో ఆశ్రమ హాస్టలను,సంక్షేమ హాస్టలను పట్టించుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన విమర్శించారు. విచారణ కమిటీ తక్షణమే ఈ ఘటనకు కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకుని, చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఒక్కరికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, హాస్పిటల్లో ఉన్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు మేల్కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంచంద్రబాబు నాయుడు ని కలిసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి నేత ఎస్వీఎస్ అప్పలరాజు

## నామినేటెడ్ పోస్టులో అవకాశం కల్పించాలని చంద్రబాబుకు ఎస్వీఎస్ వినతి



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : అమరావతి లో గల సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు ఈ సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తో మర్యాదపరంగా కలిశామని పార్టీ ఆవిర్భావం నుంచి గత 42 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్నానని నన్ను గుర్తించి మా ప్రాంతానికి ప్రజలకు సేవ చేసుకునే విధంగా నామినేటెడ్ పోస్ట్ కల్పించాలని. తన పూర్తి బయోడేటా ముఖ్యమంత్రి కి అందజేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం.

## మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్లో ధర్నా చేస్తున్న ఎస్సీ సెల్ నాయకులు



మొగల్తూరు.ఆగస్టు 21 జనం రిపోర్టర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాల మహనాడు ఇతర సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. మొగల్తూరులో ఉదయం నుండి. దుకాణాలు, హోటళ్ళు మూసివేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య బ్యాంకులు, పాఠశాలలును మాల మహనాడు కార్యకర్తలు నాయకులు మూయించివేశారు. మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్లో కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో మండల మాలమహనాడు అధ్యక్షులు కుమారస్వామి, డొల్లా రత్నంరా జు, వర్ధనపు సుధాకర్, వడ్లమూడి శ్రీను, ఇంజేటి దానం, నల్లి నాగరాజు, ఇంజేటి రాజు, వేగి రాజశేఖర్, డేవిడ్, కాకర ప్రసాద్, బుంగా నాగేశ్వరరావు, చంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం పంచాయతీ కార్యాలయం ముందు మహిళలు ధర్నా



నార్పల ఆగస్టు 21 జనం రిపోర్టర్ : మండే ఎండను సైతం లెక్కచేయకుండా స్థానిక కోటవీధికి చెందిన మహిళలు స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం ముందు భారీగా తరలివచ్చి తమ కాలనీ కి సక్రమంగా తాగునీరు సరఫరా చేయాలని బుధవారం బైఠాయించారు. తమ కాలనీకి గత నెల రోజులుగా తాగునీరు సరఫరా కావడంలేదని, అరకొరగా పంపిణీ చేస్తున్న తాగునీరు ట్యాంకుల వల్ల కాలనీ లోని మహిళల మధ్య గొడవలు జరగడం వల్ల కొంతమంది మహిళలు గాయాల పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటవీధి కాలనీ మహిళల నిరసన కార్యక్రమానికి సిపిఐ మండల నాయకులు సాకే గంగాధర ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు సంఘీభావం ప్రకటించారు. కోటవీధి కాలనీ మహిళలతోపాటు సిపిఐ నాయకులు కూడా బైఠాయించారు. పంచాయతీ అధికారులు పలుకుబడి కలిగిన వారికే తాగునీటి ట్యాంకులు పంపిస్తున్నారని ఆరోపించారు. తాగునీటి కోసం మహిళల మధ్య గొడవలు జరుగుతున్నాయని, తనకు గాయాలయ్యాయని కాలనీకి చెందిన మైమూన్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు కథలమని భీష్మించుకొని కూర్చున్నారు. వీరి నిరసన కార్యక్రమం వల్ల ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. నిరసన వ్యక్తం చేస్తున్న మహిళల వద్దకు ఎంపీడీవో దివాకర్ తరలివచ్చారు. బోర్లు ఏంటి పోవడం వల్ల కోటవీధికి సక్రమంగా తాగునీరు అందించలేకపోయామని తెలిపారు. సిస్టం ట్యాంకులను వినియోగంలోకి తెస్తామని, కోటవీధిలో ఏర్పడ్డ తాగునీటి ఎద్దడి నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో దివాకర్ కోటవీధి మహిళలకు నచ్చ చెప్పారు. కోటవీధి మహిళల నిరసన కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు పప్పూరు మహబూబ్ బాషా, సిపిఐ నాయకులు గంగాధర, చేపల రామాంజి, సుధాకర్, కాలనీకి చెందిన పెద్ద పెద్దయ్య, కాలనీకి చెందిన జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బంద్ విజయవంతం

## సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కునమల్ల చంద్రయ్య




చొప్పదండి, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : ఎస్సీ ఎస్టీల ఉప వర్గీకరణను రాష్ట్రాలు అమలు చేయవచ్చని మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ బుధవారం భారత్ బంద్ లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బంద్ స్వచ్ఛందంగా ప్రజలు పాటించారు. బంద్ ను విజయవంతం చేయటానికి పాటుపడిన మండలం మాల మహానాడు యువత, బీఎస్పీ పార్టీ, దళిత సంఘాల నాయకులకు సహకరించిన అందరికీ మాల మహానాడు మండల శాఖ తరపున అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బంద్ లో వ్యాపార , వర్తక దుకాణాలు హోటల్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ పాటించారు. కార్యక్రమంలో మాల సంఘం మండల శాఖతో పాటు , బీఎస్పీ, దళిత సంఘాల నాయకులు పాల్గొని ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ నినాదాలు ఇచ్చారు. కోర్టు తీర్పును రివ్యూ చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బీఎస్పీ నియోజక వర్గ బాధ్యుడు పిట్ట మనోహర్, నల్లాల అఖిల్, మండల ప్రధాన కార్యదర్శి యశోద రాజయ్య, ఉపాధ్యక్షులు పురుషోత్తం కనకయ్య, రాజు, యూత్ అధ్యక్షుడు కళ్లెం నవీన్ కుమార్ ,ఈసారపు అజయ్, అన్ని గ్రామాల సంఘ అధ్యక్షులు కాటం శంకర్, మ్యాకల తిరుపతి, ఆనంతుల శేఖర్, బత్తుల హరీష్, అన్ని గ్రామాల సంఘ యువకులు హన్మాండ్ల లక్ష్మీకాంత్,పిట్టల ఉదయ్,తమ్మడి సోను, సాయి, మహేష్, మల్లేష్, నాయిని కాంతయ్య, బీమా శ్రావణ్ కుమార్,నల్లాల కళ్యాణ్, బొట్ల శ్రీధర్,మ్యకల అనిల్ కుమార్, మహేష్, చిలుక ప్రదీప్,కళ్లెం రమేష్, సందీప్,మద్దెల నరేష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులుగా మనోహర్ గౌడ్ ఎన్నిక



ఆత్మకూరు వనపర్తి జిల్లా ఆగస్టు 21 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులుగా అక్కిమి మనోహర్ గౌడ్ నియమితులయ్యారు.వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చి విద్యార్థి దశలో ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా అనేక సామాజిక ఉద్యమాలలో విద్యార్థి ఉద్యమాలలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సు కోసం మనోహర్ గౌడ్ పని చేశారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ నాయకత్వం గుర్తించి గురువారం రోజు రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను విశ్వాసంతో నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆక్వా చెరువులు తవ్వకాన్ని అడ్డుకున్న వరి రైతులు.



మొగల్తూరు, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : మొగల్తూరు పంచాయతీ పరిధి నక్కావారిపాలెంలో తమ చేలను అనుకుని అక్వా చెరువులు తవ్వుతుండటంతో సరిహద్దు వరి సాగు రైతులు తవ్వకం పనులు బుధవారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా నక్కావారిపాలెంకు చెందిన పిల్లి శ్రీనివాసరావు, వెంకట నాగరాజు, దంపనబోయిన ప్రసాద్, గుడాల బొండియ్య, గుబ్బల మహలక్ష్మీ, పిల్లి సీతామహలక్ష్మీ, కడలి శ్రీనివాస్ అనే రైతులు విలేకరులతో మాట్లాడారు. భీమ వరం మండలం వెంప గ్రామానికి చెందిన ఒకరు తమ సరిహద్దులో భూమి కొనుగోలు చేశారన్నారు. ఆభూమిని ఇటివల ఆక్వా చెరువులు తవ్వేందుకు ఏర్పాట్లు చేసి ప్రొక్లెయిన్తో చెరువులు తవ్వుతున్నారన్నారు. అయితే తమ చేలల్లోని మురుగునీరు వెళ్ళే బోదె మార్గం మూసివేసి ఆక్వా చెరువులు తవ్వ తున్నారని ఫలితంగా తమకు చెందిన వ్యవసాయ భూముల్లో మురుగునీరు లాగే పరిస్థితి లేదన్నారు. దీంతో తామంతా వరి సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. గత రెండు మూడు పర్యాయాలుగా సదరు వ్యక్తి చెరువు తవ్వే ప్రయత్నం చేయగా తాము అడ్డుకుని అధికారులుకు ఫిర్యాదు చేయగా ఆసమ యంలో అధికారులు అక్వా చెరువులు తవ్వకాలు నిలిపివేశారన్నారు. తిరిగి కొద్ది రోజుల నుండి తమ చేలను అనుకుని ఆక్వా చెరువులు తవ్వుతుండటంతో నీటి పారుదలశాఖా మంత్రికి, జిల్లా కలెక్టర్, రె వెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో తమపై అక్వా రైతు అక్రమ కేసులు పెట్టిస్తూ బెదిరి స్తున్నారని వాపోయారు. తమకు కనీసం మురుగుబోదె సదుపాయం చూపించి అక్వా చెరువు తవ్వితే తమకు అభ్యంతరం లేదని ఇలా కాకుండా అక్వా చెరువులు తవ్వితే పోరాడతామని రైతులు తెలిపారు.

# తైవాన్ జామ మొక్కలు పంపిణీ చేసిన చిరు అభిమానులు.



మొగల్తూరు, ఆగస్టు 21 జనం రిపోర్టర్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని బుధవారం రామన్నపాలెంలో చిరు అభిమానులు తైవాన్ జామ మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా చిరు అభిమాన సంఘాల అధ్యక్షుడు కొపెల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చిరు, పవన్ అభిమానులు చిరంజీవి జన్మదిన వేడుకలు పుర స్కరించుకుని వారం రోజులు పాటు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇకపై మెగా అభిమానులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు అంజనా సత్తిబాబు, కొల్లాటి గోపి, సర్పంచ్ ఎలీషా. ఉప సర్పంచ్ మేకల ఆజాలు చిరంజీవి జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిప్పళ్ళ రాంబాబు, పిప్పళ్ళ సత్య, ప్రసాద్, సత్యనారాయణ, ఇంటి ఏడుకొండలు, ఆకన నరేష్, ప్రకాష్, శ్రీను, కడియం శివ. దూసనపూడి కోటి, గన్నాబత్తుల కుమార్, లక్కు శేషు, చాగంటి శ్రీను, అయితం చందు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి పెద్ద చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం



హసన్ పర్తి మండలం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం విషయం తెలుసుకున్న హసన్ పర్తి పోలీసులు మృతుని గుర్తు వివరాలను వెల్లడించారు మృతుని వయసు సుమారు 50 సంవత్సరాలు,బట్టతల, తెలుపు గడ్డం సుమారు రెండు రోజుల క్రితం పడి చనిపోయి శరీరం ఉబ్బి ఉన్నది, నాలుక బయటికి వచ్చి,కళ్ళు బయటికి ఉబ్బి ఉన్నవి దుస్తువులు శరీరంపై ఫుల్ తెలుపు రంగు బనియన్, రెడ్ పట్టి కట్ డ్రాయర్, దానిపైన ముదురు ఆకుపచ్చ రంగు లేత ఆరెంజ్ కలర్ లైన్లు కల ఫుల్ రాయల్ డ్రాయర్, దానిపైన నలుపు కలర్ షార్ట్ కుడివైపు చినిగి ఉంది. ముఖానికి లేత ఆరెంజ్ కలర్ దస్తి మాస్క్ వలె కట్టబడి ఉంది. ఇతని ఆచూకీ తెలిసినవారు దయచేసి సంప్రదించగలరు. ఇన్స్పెక్టర్ హసన్ పర్తి 8712685124 ఎస్సై హసన్ పర్తి 8712685097 పోలీస్ స్టేషన్ హసన్ పర్తి 8712685015.

## కొత్తపేట గ్రామం బొడ్రాయి ప్రతిష్టాపనలో లక్ష్మీ గణపతి హెూమం, కుంకుమార్చన కార్యక్రమం..ఆలయ కమిటీ సభ్యులు వెల్లడి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** గ్రేటర్ వరంగల్ 3 డివిజన్ కొత్తపేట గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం లంక ప్రతాపరెడ్డి , నేరెళ్ల రాజు,ఆధ్వర్యంలో అర్చనలు,లక్ష్మీ గణపతి హెూమం,కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ మెంబర్లు లంక ప్రతాప్ రెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్,నాగవరపు సుధాకర్,హనుమండ్ల అనిల్ కుమార్,ఇందూరి నరేందర్,కొండ కుమార్ స్వామిపురం సతీష్,నేరెళ్ల రాజేందర్,గాదేరాం,మేకల నవీన్ కుమార్,గ్రామ ప్రజలు చింతాకుల తిరుపతిరెడ్డి షాబాద్ మధు,పడమటి శ్రీధర్,హిందువులు రంజిత్ తాళ్లపెల్లి రంజిత్ కుమార్,పాల్గొన్నారు.



## చాట్రాయి లోఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకముగా చేసిన బంద్ ప్రశాంతం.....




చాట్రాయి. **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలంలో ఎస్సీ వర్గీకరణ కు అనుకూలముగా ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ఏ రాష్ట్ర పరిధిలో వాళ్లే వర్గీకరణ చేసుకునే అధికారం ఇవ్వడంతో తీర్పు ఇవ్వడంతో తీర్పు నువ్యతిరేకిస్తూ వర్గీకరణ నిలిపివేయాలని ఎస్సీ మాల సామాజిక వర్గ నాయకులు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం భారత్ బంద్ కు పిలుపు ఇవ్వడంతో చాట్రాయి మండలంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించడం జరిగింది. మొదటిగా నీలిరంగు టీ షర్టు, కండువా ధరించి జై భీమ్, ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలంటూ నినాదాలు చేయడం జరిగింది. మండలం మాల మహానాడు నాయకుడు ధారా. రాజు మాట్లాడుతూ అన్నదమ్ముల గా ఉన్న ఎస్సీలను ప్రస్తుత ప్రభుత్వం విడదీసే ప్రయత్నం చేస్తుందని దానిలో భాగంగానే సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చే విధంగా పావులు కది పారని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచే ప్రయత్నం చేయకుండా ఎస్సీలను విడగొట్టే ప్రయత్నం చేయటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలు, ప్రైవేట్ రంగ విద్యాసంస్థలు, వ్యాపారులు, బ్యాంకులు స్వచ్ఛందంగా బంద్ పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్క .రాము, బుర్రి .రమేష్, గంధం. రాజేష్, దారా.సుందర్రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేస్తాం



నార్పల **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని స్థానిక టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు తెలిపారు. బుధవారం తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేయడానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ తోపాటు మండల కేంద్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కుంటుపడిందని టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు తెలిపారు.

## పొన్నూరులో భారత్ బంద్ విజయవంతం



పొన్నూరు **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఎస్సీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ పిలుపుమేరకు బుధవారం దేశ వ్యాప్త బంద్ లో భాగంగా గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందును నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిరసన తెలిపారు. అనంతరం మాల మహాసభ రాష్ట్ర నాయకులు మల్లెల వెంకటరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు బ్రాహ్మణవాదానికి మద్దతు ఎస్సీ వర్గీకరణ చేసిందని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరి పై ఆయన మండిపడ్డారు. పట్టణంలోని అన్ని వ్యాపార సముదాయాలను ప్రభుత్వ,, ప్రైవేటు విద్యా సంస్థలను మూఇంచి వేశారు. పట్టణ ప్రజలు,అన్ని వ్యాపార సంస్థల వారు బంద్ కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య, మాల సంఘాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ లో జాయిన్ అయిన మాజీ సిపిఎం పార్టీ నాయకులు మోచెర్ల ఎలీషా....



నూజివీడు, **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** సిపిఎం నూజివీడు మండలం మాజీ కార్యదర్శి గా నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నేతగా పనిచేసిన రెగుంట గ్రామానికి చెందిన మోచెర్ల ఎలీషా గారు జనసేన పార్టీ సిద్ధాంతాలు ,పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నూజివీడు జనసేన పార్టీ కార్యాలయం (ద్వారక థియేటర్ ఎదురు)లో జనసేన పార్టీ నాయకులు సమక్షంలో పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, యర్రంశెట్టి రాము ముమ్మలనేని సునీల్ కుమార్ మెడలో జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలీషా 15 సంవత్సరాలపాటు సిపిఎం లో పనిచేసి పార్టీలోకి రావడం చాలా శుభపరిణామం అని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలు లో పాల్గొని , ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎలీషా కి పార్టీ తగిన రీతిలో గుర్తింపు ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము నూజివీడు నియోజకవర్గ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్, నూజివీడు టౌన్ నాయకులు, షేక్ బాజి, ఎం ఎన్ పాలెం నాయకులు ,ఎస్ కె మస్తాన్,నూజివీడు జనసేన పార్టీ వీరమహిళ పావని కోటి నాయక్ ,శివ, జన సైనికులు పాల్గొన్నారు .

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం



కుత్బుల్లాపూర్ **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** షిరిడి హిల్స్ రోడ్ నెంబర్ 30 జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ దగ్గర సమీపంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు ఆగస్టు 16వ తారీఖు శుక్రవారం నుంచి ఆగస్టు 21 తారీకు బుధవారం వరకు ఆలయ నిర్వాహకులు శ్రీమతి శ్రీ అడేపు మంజులత నాగరాజు, దంపతుల, తనీష్, నక్షత్ర సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాలను ముగించడం జరిగింది, ఈ కార్యక్రమానికి చైర్మన్ ఆడేపు నాగరాజు, అధ్యక్షులు రాములు గంగాద్రి, ప్రధాన కార్యదర్శి శేషు మువ్వారపు, కోశాధికారి బండి రాము, సలహాదారులు సిహెచ్ దాసు, ఏస్ మహేందర్, జి తిరుపతిరెడ్డి, కే బాలరాజు గౌడ్, సిహెచ్ శ్రీనివాస్, మోహన దేవి, ఆర్ మోహన దేవి, కొండ స్వామి, ప్రధాన అధ్యక్షులు పి తిరుపతిరెడ్డి, బి శ్రీశైలం, జాయింట్ సెక్రెటరీ ఏ బాలాజీ, డి మల్లేష్ ,ఈ రాజు, మరియు కమిటీ మెంబర్స్ నాయుడు, శ్రీనివాస్, మహేష్, భాస్కర్, నరసింహ, మురళి, భూమయ్య, సతీష్, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, సచిన్, ఈ కార్యక్రమంలో వారితో పాటు జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, పి ఎల్ ప్రసాద్, స్థానికులు, గ్రామ ప్రజలు, పెద్దలు అందరూ కలిసి పాల్గొని ఆ అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులై విగ్రహ ప్రతిష్ట ఉత్సాహ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## అన్యాయం జరిగిన మహిళ కార్మికురాలికి నష్టపరిహారం ఇప్పించిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




కుత్బుల్లాపూర్ **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని రాయదుర్గలో "అరబిందో ఇన్ఫ్రా స్ట్రోక్చర్ ప్రైవేట్ లిమిటెడ్" భవన నిర్మాణ సంస్థలో కార్మికురాలు కాంతమ్మ గత కొన్ని సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ గ కాంట్రాక్టర్ శేఖర్ దగ్గర పని చేయడం జరుగుతుంది... పని చేస్తుండగా కార్మికురాలు కాంతమ్మకు ఎడమ కాలు ప్యాక్చర్ కావడంతో హాస్పటల్లో చికిత్స చేయించి ఆ తర్వాత నీ ఏజ్ అయిపోయింది నువ్వు ఈ సంస్థలోకి రావద్దు అని కాంట్రాక్టర్ శేఖర్ అన్నాడు,కార్మికురాలకు రావలసిన వైద్య ఖర్చులు మరియు బెనిఫిట్స్ ఇవన్నీ ఇవ్వకుండా కాంట్రాక్టర్ శేఖర్ పంపించేవాడు, ఎవరికి చెప్పినా నన్నేం చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యంగ చేస్తూ మాట్లాడేవాడు... కాంతమ్మ అనే కార్మికురాలికి రావలసిన బెనిఫిట్స్ అదే విధంగా హాస్పిటల్ ఖర్చులు అవి ఏవి ఇవ్వకుండా, పంపించేవారు, కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి బంధువుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు కాంతమ్మకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "అరబిందో ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ" దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్ శేఖర్ మరియు సంస్థ యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన వైద్య ఖర్చులు మరియు బెనిఫిట్స్ గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలికి కాంతమ్మకు కి రావాల్సిన మొత్తం హాస్పిటల్ ఖర్చులతో సహా 40,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికురాలు కాంతమ్మ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## ఇదేనా రుణమాఫీ మీద మీ చిత్తశుద్ధి

-రైతుల ఆందోళనలు కనపడతలేవా...కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కళ్ళకు గంతలు కట్టుకున్నారా..

-కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్





కరీంనగర్ **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** రుణమాఫీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారిపై పూడూరు వద్ద రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు నేల మీదనే పడుకొని ప్రభుత్వ తీరుపై రవిశంకర్ నిరసన తెలిపారు. ఆందోళన చేస్తున్న రైతులను,టిఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకొని అక్కడి నుంచి పంపించి వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని రవిశంకర్ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని లేని యెడల రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు కళ్లకు గంతలు కట్టుకున్నారా అంటూ ఆరోపించారు రైతుల పక్షాల బి ఆర్ ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందని రవిశంకర్ అన్నారు.

## జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం కి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



గోపాలపురం **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు అధ్యక్షతన జనసేన పార్టీ ఆత్మీయ సన్మాన మహెూత్సవం - కాకర్ల ఫంక్షన్ హాల్ -దేవరపల్లి నందు అద్భుతంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి అతీరథ మహారధులుగా ఆంధ్ర ప్రదేశ్ సినిమాటోగ్రఫీ - పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొల్లిశెట్టి శ్రీనివాసరావు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చైర్మన్)ఏజెన్సీ ట్రైగర్ కరాటం రాంబాబు ఆంధ్ర ప్రదేశ్ జనసేన పార్టీ మెంబర్ ఘంటసాల వెంకటలక్ష్మి ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి గారు కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ గోపాలపురం జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు...



## ప్రజా సమస్యలపై పట్టింపేది

-ప్రతిపక్ష హెూదాలో ఉండి స్థానిక సమస్యలపై నోరు విప్పని ఎమ్మెల్యే

-బిజెపిని విమర్శిస్తేనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వస్తుందా...

-మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్




కరీంనగర్ **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** ఓట్లేసి గెలిపించిన పాపానికి నమ్ముకున్న కరీంనగర్ ప్రజలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అందుబాటులో ఉండకుండా స్థానిక సమస్యలను గాలికి వదిలేసి నిత్యం విదేశీ పర్యటనలు చేయడం హైదరాబాద్ ఢిల్లీకి తిరగడం వరకే పనిగా మారిందని ప్రతిపక్ష హెూదాలో స్థానిక సమస్యలపై ప్రభుత్వంపై ఒక్కగానొక్క విమర్శ చేయకుండా నోరు మూసుకొని ఉండటంలో ఆంతర్యం ఏమిటో, స్పష్టం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ళపు రమేష్ మాట్లాడుతూ...బిజెపి పార్టీని కేంద్రమంత్రి బండి సంజయ్ నీ విమర్శించడం ఆపి కరీంనగర్ నగర అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. ఓటు వేసిన పాపానికి ప్రజలు నేడు గోసపడుతున్నారని కరీంనగర్ నియోజకవర్గంలో వందలాది సమస్యలు తిష్ట వేసి ఉన్న అట్టి సమస్యల పరిష్కారానికి గెలిచినప్పటి నుండి ఎమ్మెల్యే ఎంత మేరకు ప్రజల్లో తిరిగి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నది కూడా అర్థం కాకుండా ప్రస్తుత వ్యవస్థ తయారయిందని ఆరోపించారు. ఉనికి కోసం ఉబలాటపడే నాయకుడు వెలిచాల రాజేందర్ రావు అని పసలేని పనికిమాలిన విమర్శలు చేస్తూ తాను తవ్వుకున్న గోతిలో తానే పడుతున్నట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. బిజెపిని విమర్శిస్తేనే నీకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వస్తుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయించే దమ్ము రాజేంద్ర రావుకు ఉందా అని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్ల పెంపు ఎప్పుడు చేస్తారని పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ జరగలేదని కల్యాణ లక్ష్మి లో తులం బంగారం సంగతి ఏందని పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సాయం కి సంబంధించిన ప్రకటన ఎప్పుడు అమలవుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే ఇన్నో హామీలు ఉన్నాయని వాటిని అమలు చేయించకుంటే నిత్యం బిజెపిని విమర్శించే రాజేంద్ర రావు కరీంనగర్ లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ.....

-ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి.....

-నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి...

-రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్...




రామగుండం **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధి పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరస్థులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసు లతో పాటు ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు చేసిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పురోగతిపై ఆడిగి తెలుసుకున్నారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని సూచించారు. శాస్త్రీయ పరిశోధన ద్వారా కేసులను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, విచారణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పెద్దపెల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



## వివేకానంద ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సమావేశం



వి ఆర్ పురం **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** వివేకానంద ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సమావేశం బుధవారం రేఖపల్లి సమీపంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మండల పాత్రికేయులు అందరు కలిసికట్టుగా ఉండి పాత్రికేయల సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. గతవారం చట్టిలో జరిగిన నాలుగు రాష్ట్రాల పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నామని అందులో నాలుగు రాష్ట్రాల పాత్రికేలా సమస్యలపై చర్చించామని అన్నారు త్వరలో కూనవరంలో జరగబోయే నాలుగు మండలాల పాత్రికేయుల సమావేశానికి అందరూ హాజరుకావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మసకపల్లి సత్తిబాబు, కప్పల కృపారావు , ఎక్కిల నాగేంద్రబాబు నరేష్ వెంకటేష్ నాగేశ్వరరావు ఎడ్ల విజయరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మళ్ళీ మొదలైన ఉజ్వల్ భారత్ పధకం..!!

ఉచితంగా గ్యాస్ సిలిండర్.. ఇలా అప్లై చేసుకోండి!..!!

వికారాబాద్ జిల్లా **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** మోదీ ప్రభుత్వం ఉజ్వల్ పథకాన్ని తిరిగి ప్రారంభించింది. ఈ పథకం రెండో ఫేజ్ కింద ఇప్పటికే 2.34కోట్లమంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారు. ఇందు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ వర్గాలకు చెందిన మహిళలై ఉండాలి. 18సంవత్సరాల వయసు నిండటంతో పాటు మరో ఎల్పీజీ కనెక్షన్ ఉండకూడదు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబరు తీసుకొని దగ్గరలోని ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ను సంప్రదించొచ్చు.

## కేశపల్లి తాండలో మధ్యాహ్న భోజనం అందని ప్రాథమిక పాఠశాల ..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 21 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల పరిధిలోని కేశవ పల్లి తాండ గ్రామాలలో పాఠశాల విద్యార్థుల ఆహారం అందించేందుకు ప్రభుత్వం అక్షయపాత్ర ద్వారా సరఫరా చేస్తుంటే కేశేపల్లి తాండ ప్రాథమిక పాఠశాలలో మాత్రం కొన్ని నెలలుగా అందించడం లేదు. గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... నవాబుపేట్ మండల పరిధిలోని కేశవపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 12 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ విద్యార్థులకు కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజనం అక్షయపాత్ర నుంచి కానీ మరియు పాఠశాల ఆవరణలో తయారు చేయడం గాని జరగడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సిద్ధపరుస్తుంటే కనీసం ఈ గ్రామంలోని విద్యార్థులకు ఆహార అందించడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో తెలియడం లేదన్నారు. ప్రతి విద్యార్థి మధ్యన భోజన సమయంలో వారి ఇంటికి వెళ్లి స్వగృహంయందు భోజనం చేయడానికి వస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కేశవపల్లి తాండలోని ప్రాథమిక పాఠశాలకు ఆహారం అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

## ప్యాచ్ వర్క్ ల ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 21 జనం రిపోర్టర్ : మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామం మర్పల్లి నుండి వయా పట్లూర్ ప్రధాన రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చే పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆర్ అండ్ బీ డీ ఈ శ్రీధర్ కొన్ని రోజుల క్రితం మండలంలోని ప్రధాన రహదారి ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపడంతో ప్యాచ్ వర్క్ పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని కట్టుబడి ఉందని ప్రజలకు మౌలిక వసతులు కల్పన కొరకు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు చాలావరకు దెబ్బతిన్నాయి అక్కడక్కడ గుంతలుగా ఏర్పడ్డ వాటిని మళ్లీ డాంబర్ కంకర వేసి గుంతలు పూడ్చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోద్దీన్ ,రాచన్న, రతన్, సర్వేశ్, రవి, పృధ్వీరాజ్, పాండు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ దీటుగా ఈ పాఠశాల...



వాంకిడి. ఆగస్టు 21 జనం రిపోర్టర్ : వాంకిడి మండల కేంద్రంలోని. బంబర గ్రామపంచయతీలో గల ఆశ్రమ ఆశ్రమ పాఠశాల. గిరి పుత్రులకు వరంగా మారింది, ఈ పాఠశాలలో కార్పొరేటు దీటుగా 23 మంది ఉపాధ్యాయులతో బోధన సాగిస్తున్నారు, అన్ని వసతులతో , నిత్యం ప్రధాన ఉపాధ్యరాయులు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తూ, ఆదర్శ పాఠశాలగా పేరు పొందింది,

## ఒక సంవత్సర కాలంలో రామగుండం నియోజకవర్గానికి అభివృద్ధి చేసి చూపిస్తా సహకరించండి....

-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : తమిళనాడు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ టి యు ఫ్ ఐ డి సి నిధుల నుండి కళ్యాణ నగర్ ,లక్ష్మీనగర్ ,మేధర్ బస్తీ, ఆనియన్ స్ట్రీట్ లలో అండర్గ్రౌండ్ డ్రైనేజి, సీసీ రోడ్స్, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి కోసం 29.50 కోట్లు కళ్యాణ్ నగర్ నగర్ సెంటర్ లో శంకుస్థాపన చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఒక సంవత్సర కాలంలో రామగుండం నియోజకవర్గానికి అభివృద్ధి చేసి చూపిస్తా సహకరించండి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో 800 విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం అని తెలుపుతూ ప్రత్యేక అభివృద్ధి నిధులతో కార్పొరేషన్ లోని డివిజన్ లో అభివృద్ధి కొరకై పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి స్థానిక 42వ. డివిజన్ కళ్యాణ్ నగర్ సెంటర్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ , నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, కాంగ్రెస్



పార్టీ నాయకులు పాల్గొన్ని ప్రత్యేక అభివృద్ధి నిధులతో రామగుండం కార్పొరేషన్ పరిధిలొని అన్ని డివిజన్ లో అభివృద్ధికై కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ. రామగుండం నియోజకవర్గనికి లక్ష్మీ నగర్ ప్రాంతం గుండెకాయ లక్ష్మీ నగర్ ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుండి షాపింగ్ చేయడానికి వచ్చే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తాను ఆని తెలిపారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్ చౌరస్తాలో తమిళనాడు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టి యు ఫ్ ఐ డి సి) నిధులు29.50 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఎస్ డి ఎఫ్, డి ఎం ఎస్ టి సి ఎస్ ఆర్ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తాం ఆని ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. అదేవిధంగా ఇప్పటికే 100 కోట్ల నిధులు తెచ్చామని పార్లమెంట్ ఎన్నికల్లో టెండర్ల జాప్యం కారణంగా పనులు ప్రారంభాన్ని ఆలస్యం జరిగిందన్నారు. కొంతమంది అవగాహన రహిత్యంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా గత వర్షాలకు గుంతల మాయమైన రోడ్లను బాగు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది .రామగుండం నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని కోరుతున్న, రానున్న రోజులలో పూర్తిస్థాయిలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని అదేవిధంగా, రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిని సహకరించాలని ఇతర పార్టీ నాయకులు అభివృద్ధి చూడలేక ప్రజలను తప్పుదారి చూపించే ప్రయత్నం చేస్తున్న పద్ధతి ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక మందులు వేస్తే ప్రజలు ఊరుకోరు అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ , మున్సిపల్ అధికారులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు విజన్ ఉంది, జగన్ కు అది ఉంది,

గత వైసీపీ ప్రభుత్వం వలన ఆ పార్టీ నాయకులకు లాభాలు తప్పా వారివలన సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. జగన్ హయాంలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు జిల్లాలోని ప్రాజెక్టులతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని ప్రాజెక్టులను పూర్తిగా గాలికి వదిలేసిన వైసీపీ నాయకులు ఆ ప్రాజెక్టుల కోసం ఖర్చు చెయ్యాల్సిన డబ్బులు వారి జేబుల్లో వేసుకుని జల్సాలు చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. నెల్లూరులో టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

జగన్ కు జర్క్ ఇచ్చిన సీబీఐ, కోర్టులో సీబీఐ కౌంటర్ తో మాజీ సీఎం షాక్

వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో రైతులను సర్వ నాశనం చేశారని, అన్నదాతలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, రైతులను ఆదుకోవడంలో జగన్ పూర్తిగా విఫలం అయ్యారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. రెండున్నరేళ్ల క్రితం వరదల్లో సోమశిల ప్రాజెక్టు దెబ్బతిన్నా దానిని మరమ్మతులు చేయడానికి జగన్ ఏమాత్రం ఆసక్తి చూపించలేదని, ఈ ప్రాంత ప్రజలపై వైసీపీ నాయకులకు కూడా ఎలాంటి ప్రేమ లేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. సోమశిల ప్రాజెక్టు దెబ్బతిందని తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు ఆకస్మికంగా ఇక్కడికి వచ్చి సోమశిల ప్రాజెక్టును పరిశీలించారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు చేశారు. గతంలో జగన్ లాగా పోలీసు బలగాలతో, పరదాలు కట్టుకుని, కనపడిన చెట్లు కొట్టేసి సోమశిల ప్రాజెక్టు పరిశీలించడానికి రాలేదని వైసీపీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

జోగి రమేష్ కు కౌంట్ డౌన్, సార్ మీరు వస్తారా?, మమ్మల్ని రమ్మంటారా, మీ ఇష్టం

దెబ్బతిన్న సోమశిల ప్రాజెక్టును సీఎం చంద్రబాబు పరిశీలించారని, త్వరలో ఆ ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు చేశారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకు వెళ్లే ప్రణాళిక ఉందని త్వరలో ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ మంత్రి, నెల్లూరు జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న ముఖ్యమంత్రి అని, జగన్ గతంలో పరదాలు వేసుకుని తిరిగిన ముఖ్యమంత్రిగా రికార్డు బ్రేక్ చేశారని, అందుకే ప్రజలు జగన్ ను పట్టించుకోకుండా పక్కన పెట్టేశారు అని మంత్రి ఆనం రామరానాయణ రెడ్డి విమర్శించారు.

# ఈవీఎంల గురించి బాగా తెలిసిన వ్యక్తి చంద్రబాబే

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమిపై లోక్‌సభ మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏపీలో 12.5 శాతం మేర ఓట్లు అధికంగా పోల్ అయ్యాయంటూ ఓట్ ఫర్ డెమోక్రసీ ఇచ్చిన సమాచారంపై స్పందించారు. 12.5 శాతం ఓట్లు అధికంగా పోల్ కావడం అంటే మాటలు కాదని, దీనిపై ఎందుకు విచారణ జరిపించకూడదని ప్రశ్నించారు. అది అబద్ధం, అవాస్తవం అని తేలితే ఏపీలో ఓట్ ఫర్ డెమోక్రసీ సంస్థ కార్యకలాపాలను నిషేధించవచ్చని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నది చంద్రబాబు నాయుడేనని, ఆయన ప్రభుత్వంపై ఈ సంస్థ చేసిన ఆరోపణలపై ఎందుకు స్పందించకపోవడం పట్ల ఉండవల్లి అరుణ్ కుమార్ అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో చంద్రబాబు ఎక్స్‌పర్ట్ అని ఉండవల్లి వ్యాఖ్యానించారు. దేశంలో ఈవీఎంలకు వ్యతిరేకంగా మాట్లాడిన మొట్టమొదటి వ్యక్తి



అయనేనని గుర్తు చేశారు. ఈవీఎంలు తప్పు అని చెప్పింది చంద్రబాబేనని పేర్కొన్నారు. ఇప్పుడు వస్తోన్న అనుమానాలను క్లియర్ చేయాల్సింది కూడా ఆయనేనని చెప్పారు. లేదంటే- ఓట్ ఫర్ డెమోక్రసీ ఇచ్చిన నివేదిక బోగస్ అని ప్రకటించాలని, దాన్ని నిషేధించాలని అన్నారు. ఓట్ ఫర్ డెమోక్రసీలో ఉన్న వాళ్లందరూ వివిధ రంగాల్లో అత్యంత నిష్ణాతులని, వాళ్లెందుకు ఇలా బోగస్ సమాచారాన్ని ఇస్తారని ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం..స్లిప్పులను 45 రోజుల పాటు భద్రపర్చాల్సి ఉందని, పోలింగ్ ముగిసిన 20 రోజుల్లోనే వాటిని డెస్ట్రాయ్ చేయాలంటూ అప్పటి ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలను సైతం జారీ చేశారని ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు లెక్కించడానికి స్లిప్పులను భద్రపర్చాల్సి ఉంటుందని, దీనికి భిన్నంగా 20 రోజుల్లోనే వాటిని నామరూపాల్లేకుండా చేశారని ఉండవల్లి పేర్కొన్నారు. ఒక ఈవీఎంను సంపాదించారనే కారణంతో హరి ప్రసాద్‌ను జైలులో కూడా పెట్టారని, వాటిపై ఆయన ఎంతో అధ్యయనం చేశారని అన్నారు.

# సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులు...

-పని చేయని సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం....

-సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు...

రామగుండం ఆగస్టు 21 జనం రిపోర్టర్ : సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పని చేయని పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది అని రామగుండం పోలీస్ కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఒక ప్రకటన లో తెలిపారు. బుధవారం గోదావరిఖని, మేడిపల్లి, ఎన్టీపీసీ ఏరియాలో బీహార్ కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తు ,సైబర్ నేరాల కోసం పాత మొబైల్ ఫోన్లను తక్కువ ధరకు ప్రజల నుంచి కొనుగోలు చేసి ప్లాస్టిక్ వస్తువులు లేదా డబ్బును ఇచ్చి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని రామగుండం సీసీపీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి సమాచారం అందగా, సీసీపీఎస్ ఎస్ హెచ్ వో కృష్ణ మూర్తి , సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు తమ పేర్లు 1.మహ్మద్ షమీమ్ 2.అబ్దుల్ సలాం 3.మహ్మద్ ఇఫ్తికార్ గా తెలిపారు. .వీరంతా బీహార్ లోని హతియా దియారా నివాసితులు. వారి వద్ద నుంచి సుమారు 4 వేల పాత మొబైల్ ఫోన్లు ఉన్న మూడు గోనె సంచులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. రామగుండం, దాని చుట్టుపక్కల జిల్లాలోని ప్రాంతం నుండి నెల రోజులలో బిహార్ కు తరలించాలనే ఉద్దేశంతో నిందితులు ప్రజల



నుంచి తక్కువ ధరకు పాత మొబైల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారని, అట్టి మొబైల్స్ ను తమ గ్రామంలో నివసిస్తున్న తమ సహచరుడికి అప్పగిస్తారని విచారణలో వెల్లడైనది . అసోసియేట్ ద్వారా జార?ండ్ రాష్ట్రంలోని జమ్తారా, దియోఘర్ తదితర ప్రాంతాలకు చెందిన సైబర్ మోసగాళ్లకు ఈ మొబైల్ ఫోన్లు సరఫరా అవుతాయి. సైబర్ మోసగాళ్లకు విక్రయించే ముందు వారి సహచరుడు అక్తర్ ఇట్టి మొబైల్ ఫోన్ల యొక్క సాఫ్ట్వేర్, మదర్ బోర్డు, ఇతర భాగాలను రిపేర్ చేసి సైబర్ నేరగాళ్లకు ఇచ్చేవాడు. ఈ సైబర్ మోసగాళ్లు రిపేర్ చేసిన ఫోన్లను ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడి మోసపూరితంగా సంపాదించిన డబ్బును అక్తర్,వారు పంచుకుంటారు. రామగుండం టీజీసీఎస్బీలోని సీసీపీఎస్లో సి ఆర్.నెం .30/2024, సెక్షన్. 318(4), 319(2), 61(2) బి ఎన్ ఎస్, సెక్షన్. 106 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్, సెక్షన్ . 66 (డి) ఐ టి ఆక్ట్ -2008 ల కింద కేసు నమోదు చేశారు. ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని, ఇవ్వొద్దని ఇన్స్పెక్టర్



కృష్ణ మూర్తి సూచించారు. పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారు.

**నిందితుల వివరాలు....**



ఏ1. మహమ్మద్ షమీమ్ , వయస్సు 30 సంవత్సరాలు, ముస్లిం, చిన్న వ్యాపారం, ఛతియా గ్రామ నివాసి, భోగకారియాత్ పోస్ట్, పూర్ణియా (ఎం), భోగభట్గామా జిల్లా, బీహార్ రాష్ట్రం. ఏ2. అబ్దుల్ సలాం , వయస్సు 28 సంవత్సరాలు, ముస్లిం, హతియాడియారా గ్రామ నివాసి, రౌతారా పోస్ట్, కోరా (ఎం), బీహార్ రాష్ట్రం, కతిహార్ జిల్లా. ఏ3. మొహమ్మద్ ఇఫ్తికార్ , వయస్సు 32 సంవత్సరాలు, ముస్లిం, హతియాదియారా గ్రామ నివాసి, రౌతారా పోస్ట్, కోరా (ఎం), బీహార్ రాష్ట్రం, కతిహార్ జిల్లా ఏ4. అఖ్తర్ అలీ వయస్సు 37 సంవత్సరాలు, ముస్లిం, సెకండ్ హ్యాండ్ ఫోన్ల కొనుగోలు దుకాణం, హత్యదియారా గ్రామ నివాసి, పోలీస్ స్టేషన్. రౌతారా, ఖతిహార్ జిల్లా.

# ప్రారంభమైన చిరు బర్త్డే వేడుకలు..

ఇంటర్నెట్ డెస్క్: తన నటనతో ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు చిరంజీవి. ఆయన పుట్టినరోజంటే అభిమానులకు పండగరోజే. ఆగస్టు 22న ఈ మెగాస్టార్ బర్త్డే కావడంతో మెగా ఫ్యాన్స్ వారి అభిమానాన్ని చాటుకునేందుకు సిద్ధమయ్యారు. 100 దేశాల మెగా ఫ్యాన్స్ జూమ్ లైవ్‌లో సందడి చేస్తున్నారు. ఆగస్టు 21 మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 12 వరకు లైవ్ మారథాన్ నిర్వహిస్తున్నారు. ఈ లైవ్‌లో పలువురు సెలబ్రిటీలు చిరంజీవిపై వారి అభిప్రాయాన్ని.. ఆయనతో వారికున్న అనుబంధాన్ని పంచుకుంటున్నారు. “అభిమానులు లేనిదే హీరోలు లేరని చిరంజీవి ఎప్పుడూ చెబుతుంటారు. మెగా అభిమానులు చిరుపై ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటారు. ఆయన మాటకు గౌరవమిస్తారు. ఆయన కోసం.. క్షేమం కోసం ఎప్పుడూ సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అందుకే మెగా అభిమానులంటే నాకు ఎంతో గౌరవం” అని గాయని సునీత అన్నారు.



**చిరు పక్కన డ్యాన్స్.. భయంతో రాత్రంతా నిద్ర పట్టలేదు: సోనాలి బింద్రే**

“చిరంజీవి చూసినన్ని విజయాలను మరెవరూ చూడలేదు. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. అందరినీ ఒకేలా చూస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. ఆయనతో కలిసి ‘స్టాలిన్’లో నటించాను. ఆయన డ్యాన్స్‌కు అభిమానిని. ఆయన పక్కన డ్యాన్స్ చేసే అవకాశం వస్తే బాగుండని ఇప్పటికీ అనుకుంటాను. మంచి కుటుంబ కథాచిత్రంలో ఆయనతో నటించాలనుకుంటున్నా. ఆయన చేసే సేవా కార్యక్రమాల గురించి ఎప్పుడూ చెప్పుకోరు. ఆ మంచితనం చిరంజీవికి వాళ్ల అమ్మ నుంచి వచ్చింది. ఆయన ఎప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నా” అంటూ చిరంజీవికి నటి ఖుష్బూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.’సంవత్సరంలో ఎన్నో పండగలు వస్తుంటాయి. కానీ, చిరంజీవి అభిమానులకు మాత్రం ఆగస్టు22 పెద్ద పండగ. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన వ్యక్తి చిరంజీవి. ఇప్పటికీ సెట్‌లో అందరికంటే ఎక్కువ కష్టపడుతుంటారు. ఆయన తర్వాత సినిమా ‘విశ్వంభర’ మరో స్థాయిలో ఉంటుంది. విజువల్ వండర్‌గా

# రైతు రుణమాఫీని రేవంత్ గందరగోళంగా మార్చేశారు..

హైదరాబాద్: ఇవాళ్టి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టనుంది. దీనిలో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు.

వివేకా కేసులో ఉదయ్‌కు బెయిల్ మంజూరు

బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్



ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# విదేశీ పర్యటనకు అనుమతించొద్దన్న సీబీఐ

వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లేందుకు అనుమతించొద్దని సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. లండన్‌లో ఉంటున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు జగన్ సీబీఐ కోర్టు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. జగన్ విదేశి పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. ఇరువురి పిటిషన్‌లపై వాదనలు ముగియగా ఈనెల 27కు నిర్ణయాన్ని వాయిదా వేశారు. అయితే జగన్‌పై ఉన్న కేసుల విచారణ సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. పదేళ్లుగా జగన్ బెయిల్‌పైనే ఉన్నారంటూ సీబీఐ అభ్యంతరం తెలిపింది. ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని సర్వోన్న న్యాయస్థానం ఆదేశించిన నేపథ్యంలో జగన్‌కు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ న్యాయస్థానాన్ని కోరింది. సీబీఐ అభ్యంతరాలను జగన్ తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. గతంలో కూడా పలుమార్లు కోర్టు విదేశీ పర్యటనలకు అనుమతించి ఇచ్చిందని గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలను జగన్ ఎప్పుడు ఉల్లంఘించలేదని గుర్తు చేశారు. వైఎస్ మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడి సొంత రాజకీయ పార్టీనివ ఏర్పాటు చేసుకున్న సమయంలో జగన్‌పై క్విడ్ ప్రో కో కేసులు నమోదు అయ్యాయి. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ అక్రమాలకు పాల్పడ్డారనే అభియోగాలతో 11 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణ దాదాపు పదిహేనేళ్లుగా సాగుతోంది. 2011 తర్వాత పలు కేసులు



నమోదయ్యాయి. ఈ కేసుల్లో జగన్ 16నెలల పాటు జైల్లో ఉన్నారు. ఆ తర్వాత ఆయనకు బెయిల్ మంజూరైంది. ఆస్తుల కేసుల్లో జగన్‌పై ఉన్న కేసులపై విచారణ సాగదీయడంపై మాజీ ఎంపీ రఘురామకృష్ణం రాజు పిటిషన్లు కూడా దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో పెండింగ్ కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని సీబీఐ ఒత్తిడి చేస్తోంది. మరోవైపు లండన్‌లో ఉంటున్న కుమార్తె దగ్గరకు వెళ్లేందుకు జగన్ మంగళవారం నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# చదివింది తక్కువే..
# కానీ కోట్లు సంపాదిస్తున్న హీరోయిన్..




డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన హార్ట్ ఎటాక్ తో వెండితెరకు పరిచయమైంది హీరోయిన్ ఆదా శర్మ. నితిన్ హీరోగా నటించిన ఈ తో కుర్రాళ్లకు హార్ట్ ఎటాక్ తెప్పించింది ఈ బ్యూటీ. కానీ ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ కావడంతో ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో క్రేజ్ రాలేదు. ఆ తర్వాత పలు చిత్రాల్లో సెకండ్ హీరోయిన్?గా కనిపించింది. కానీ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ రాలేదు. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన హార్ట్ ఎటాక్ తో వెండితెరకు పరిచయమైంది హీరోయిన్ ఆదా శర్మ. నితిన్ హీరోగా నటించిన ఈ తో కుర్రాళ్లకు హార్ట్ ఎటాక్ తెప్పించింది ఈ బ్యూటీ. కానీ ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ కావడంతో ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో క్రేజ్ రాలేదు. ఆ తర్వాత పలు చిత్రాల్లో సెకండ్ హీరోయిన్?గా కనిపించింది. కానీ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ రాలేదు. దీంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. ది కేరళ స్టోరీ తో పాన్ ఇండియా లెవల్లో ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. తన ల విషయంలోనే కాకుండా అనేక కారణాల వల్ల వార్తల్లో నిలుస్తోంది ఈ హీరోయిన్. కొన్ని నెలల క్రితం, దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటికి మారింది. ముంబైలో జన్మించిన ఆదా శర్మ ప్రాథమిక విద్యను అభ్యసించింది. నటి కావాలనే కోరికతో అదా కూడా చదువుపై పెద్దగా ఆసక్తి చూపలేదు. చదువు పూర్తయ్యాక నటి కావాలని ఆదా శర్మ తల్లిదండ్రులు ఆమెకు సలహా ఇచ్చారు. ఆదా శర్మ 12వ తరగతి వరకు మాత్రమే చదువుకుంది. ఆ తర్వాత నటనతో పాటు డ్యాన్స్ పాఠాలు కూడా తీసుకుంది. కథక్ నృత్యంలో శిక్షణ పొందింది. విక్రమ్ భట్ '1920'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. తన మొదటి లోనే స్ట్రాంగ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తున్న ఆదా శర్మ ఇప్పటివరకు రూ.13 కోట్లకు పైగా ఆస్తులు సంపాదించుకుంది. లు, ప్రకటనలు మరియు సోషల్ నెట్‌వర్కింగ్ ద్వారా డబ్బు సంపాదిస్తుంది. షల్ మీడియాలో కూడా అదా యాక్టివ్‌గా ఉంటుంది. త్వరలో 'తుమ్కో మేరీ కసమ్'లో కనిపించనుంది.



## పూజా హెగ్డే.. పొట్టి నిక్కరులో అలా..




టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించిన పూజా హెగ్డే పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించిన పూజా హెగ్డే పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. 'ముకుంద'తో తెలుగులో అడుగుపెట్టిన పూజా, దువ్వాడ జగన్నాథం,' అల వైకుంఠపురములో' వంటి సినిమాలతో పెద్ద విజయాలను అందుకుంది. కానీ ఇటీవల కాలంలో ఆమె కెరీర్ లో బిగ్ హిట్స్ ఏమి పడలేదు. ముఖ్యంగా బాలీవుడ్ వైపు అడుగులు వేసినప్పటికీ, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' వంటి చిత్రాలు నిరాశను మిగిల్చాయి. తెలుగు చిత్రసీమలో కూడా రాధే శ్యామ్, ఆచార్య సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో పూజా కెరీర్ కు సడన్ బ్రేక్ పడినట్లయింది. అయితే ఈ విధమైన పరిస్థితులను పూజా హెగ్డే పట్టించుకోకుండా, తన కెరీర్ ని తిరిగి సెట్ చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. నాదే అంటున్న సామ్! ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో మాత్రం పూజా తన స్టైలిష్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు చర్చల్లో నిలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో తరచూ కొత్త ఫోటోషూట్లను షేర్ చేస్తూ, మోడ్రన్ అవుట్‌ఫిట్స్‌తో తన అభిమానులను ఆకట్టుకుంటోంది. తన స్టన్నింగ్ లుక్స్‌తో ట్రెండింగ్‌లో ఉండడమే కాకుండా, డిఫరెంట్ ఫ్యాషన్ ఛాయిస్‌లతోనూ కొత్త యాంగిల్స్ లో కనిపిస్తోంది. తాజాగా పూజా హెగ్డే తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫోటో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిన్న నిక్కరులో అలా ఫారెస్ట్ లో ప్రకృతిని ఆస్వాదిస్తూ కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె నార్త్ అమెరికాలో ఉన్నట్లు తెలుస్తోంది. స్టైలిష్ లుక్‌లో పూజా ఇచ్చిన పోజులు అభిమానుల మనసును దోచేశాయి. ఈ ఫోటోలపై నెటిజన్లు పాజిటివ్ గా స్పందిస్తున్నారు.- రాముడిగా రణబీర్.. అతనే ఎందుకంటే? కెరీర్ పరంగా చూస్తే, పూజా ప్రస్తుతం తమిళంలో సూర్యతో ఒక సినిమా చేయనుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా పూజా కెరీర్ కి మళ్లీ కొత్త వెలుగులు నింపుతుందని భావిస్తున్నారు. అంతేకాకుండా, బాలీవుడ్‌లో షాహిద్ కపూర్ తో కలిసి చేస్తున్న సినిమా కూడా పూజా కెరీర్ కు మరో యూ టర్న్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్ట్స్ కూడా పూజా తిరిగి స్టార్ హీరోయిన్‌గా తిరిగి నిలబడేందుకు ఎంతగానో సహాయపడతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## నయన మనోహరి నేహా శెట్టి.. అందానికి అందం..




మంగళూరు బ్యూటీ నేహా శెట్టి గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. మంగళూరు బ్యూటీ నేహా శెట్టి గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. డీజే టిల్లు సినిమాలో రాధిక పాత్రలో తెలుగు ప్రజల హృదయాలకి నేహా శెట్టి దగ్గరైపోయింది. ఆ సినిమాలో టిల్లుని చీట్ చేసే హీరోయిన్ గా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో నేహా శెట్టి ఆకట్టుకుంది. ఈ సినిమా ఓ విధంగా నేహా శెట్టిని తెలుగులో స్టార్ యాక్టర్ గా మార్చేసింది. ఈ ఏడాది గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో రాధిక క్యారెక్టర్ కి కంప్లీట్ అపోజిట్ రోల్ లో నేహా శెట్టి నటించి మెప్పించింది. ఈ క్యారెక్టర్ లో కూడా నేహా శెట్టి తన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ బ్యూటీ కన్నడంలో స్టార్ హీరో గణేష్ కి జోడీగా ముంగారు మళి 2తో తెరంగేట్రం చేసింది. ఈ సినిమా నేహాకి ఆశించిన స్థాయిలో సక్సెస్ ఇవ్వలేదు. తరువాత తెలుగులోకి పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆకాష్ హీరోగా తెరకెక్కిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. - నా దారి నాదే అంటున్న సామ్! ఈ సినిమా కూడా నేహాకి కమర్షియల్ బ్రేక్ ఇవ్వలేదు. తరువాత గల్లీరౌడీ సినిమాలో కాస్తా ఫన్ టచ్ ఉన్న క్యారెక్టర్ లో నేహా నటించింది. అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా ఈ అమ్మడు సందడి చేసింది. డీజే టిల్లు మాత్రం నేహా శెట్టికి కమర్షియల్ గా బ్రేక్ ఇచ్చింది. బెదుర్లంక 2012 చిత్రంలో కార్తికేయకి జోడీగా నటించి సక్సెస్ అందుకుంది. రూల్స్ రంజన్ లో కిరణ్ అబ్బవరంతో జతకట్టింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నేహా శెట్టి నుంచి చివరిగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హీరోయిన్ గా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ఇదిలా ఉంటే నేహా శెట్టి ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ పిక్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. %ూశ్రీంశీ =ఖుం% - రాముడిగా రణబీర్.. అతనే ఎందుకంటే? ఇదిలా ఉంటే తాజాగా మరో గ్లామరస్ ఫోటోషూట్ ని ఇన్ స్టాగ్రామ్ లో నేహా శెట్టి షేర్ చేసింది. ఇందులో వైట్ కలర్ షర్టు ధరించి ఘాటైన ఫోజులుతో బ్లాక్ అండ్ వైట్ ఫోటోలతో సందడి చేసింది. ఈ లుక్స్ లో నేహా శెట్టి చాలా రొమాంటిక్ గా ఉందనే మాట నెటిజన్లు నుంచి వినిపిస్తోంది. అలాగే అందాన్ని పొగిడేస్తూ ఆమె అభిమానులు డిఫరెంట్ కామెంట్స్ పెడుతున్నారు. మంచి గ్లామర్ రోల్ లో నేహా శెట్టిని సినిమాలలో చూడాలని అనుకుంటున్నట్లు ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు.







# తిరగబడర సామి

నటీనటులు: రాజ్ తరుణ్-మాల్వి మల్హోత్రా-మకరంద్ దేశ్ పాండే-మన్నారా చోప్రా-రాజా రవీంద్ర-ప్రగతి-వృధ్వీ తదితరులు సంగీతం: జె.బి-బోలే షావలి ఛాయాగ్రహణం: జవహర్ రెడ్డి నిర్మాత: మల్కాపురం శివకుమార్ రచన-దర్శకత్వం: ఎ.ఎస్.రవికుమార్ చౌదరి గత వారమే 'పురుషోత్తముడు' అనే సినిమాతో పలకరించాడు యువ కథానాయకుడు రాజ్ తరుణ్. ఇప్పుడు అతడి నుంచి 'తిరగబడర సామీ' అనే సినిమా వచ్చింది. ఒకప్పుడు యజ్ఞం.. వీరభద్ర.. పిల్లా నువ్వు లేని జీవితం లాంటి పేరున్న సినిమాలు తీసిన ఎ.ఎస్.రవికుమార్ చౌదరి ఈ చిత్రానికి దర్శకుడు. ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: గిరి (రాజ్ తరుణ్) ఒక అనాథ. చిన్నప్పుడే ఓ జాతరలో తప్పిపోయి తల్లిదండ్రులకు దూరమైన గిరి.. పెద్దయ్యాక ఇలా తప్పిపోయిన పిల్లలు పెద్ద వాళ్లను వెతికి పెట్టడమే వృత్తిగా మార్చుకుంటాడు. తనకూ ఓ మంచి కుటుంబం కావాలని.. పెళ్లి కోసం చాలా మంది అమ్మాయిలను చూసినా తన నేపథ్యం చూసి ఎవరూ పెళ్లి చేసుకోవడానికి ముందుకు రారు. ఇలాంటిసమయంలో శైలజ (మాల్వి మల్హోత్రా) అనే అనాథ అతణ్ని పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడుతుంది. ఇద్దరూ పెళ్లి చేసుకుని సంతోషంగా జీవిస్తున్న సమయంలో కొండా రెడ్డి (మకరంద్ దేశ్ పాండే) అనే గూండా.. గిరికి ఒక అమ్మాయిని వెతికి పట్టుకునే టాస్క్ అప్పగిస్తాడు. ఇంతకీ ఆ అమ్మాయి ఎవరా అని చూస్తే తన భార్య శైలజనే అని అర్థమవుతుంది. ఇంతకీ శైలజ ఎవరు.. తన బ్యాగ్రౌండ్ ఏంటి.. కొండారెడ్డితో ఆమెకున్న సంబంధం ఏంటి.. కొండారెడ్డి నుంచి శైలజను కాపాడుకోవడానికి గిరి ఏం చేశాడు అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: సినిమాలో విలన్ తాలూకు రౌడీలు తమకు కావాల్సిన వాడి కోసం ఫొటో పట్టుకుని వెతికే సీన్లు చూస్తుంటాం. ఇలా ఎవరికైనా ఫొటో చూపించి ఇతణ్ని ఎక్కడైనా చూశారా అని అడిగినపుడు అతను తెలియదు అంటే ఆ వ్యక్తిని వదిలేసి ఇంకొకరి దగ్గరికి వెళ్లిపోతారు. ఒకవేళ తాము అడిగిన వ్యక్తి ఏదైనా తేడాగా ప్రవర్తించినా.. అతను తాము వెతుకుతున్న వ్యక్తి తాలూకు వాడని అనుమానం వచ్చినా.. రౌడీలు అతడి మీద దాడి చేయడం చూస్తుంటాం. కానీ 'తిరగబడరా సామీ'లో మాత్రం ఈ సందర్భంలో చాలా చిత్రమైన దృశ్యాలు చూస్తాం. ఇలా ఫొటో చూపించి ఇతణ్ని చూశావా అని ఒక రౌడీ అడగడం.. అతను తెలియదు అనగానే నలుగురు చుట్టుముట్టి అతణ్ని చంపి మనిషి శవమే కనిపించకుండా మాయం చేయడం జరుగుతుంది. అలా పోయిన వ్యక్తులందరి ఫొటోలతో 'కనబడుట లేదు' అంటూ పేపర్లో పడ్డ ప్రకటనల నేపథ్యంలో ఈ సినిమా టైటిళ్లు పడతాయి. ఇంతకీ విషయం ఏంటంటే.. తాము ఇలా ఓ వ్యక్తిని వెతుకుతున్నట్లు తెలిసిన వాళ్లు ఎవ్వరూ కూడా బతకడానికి వీల్లేదంటూ ఆ రౌడీలు వాళ్లను చంపి అవతల పారేస్తుంటారట. ఇంతకీ వాళ్లు వెతుకుతున్న వ్యక్తి.. అంత డేంజరా అంటే అదేమీ కాదు. ఆ వ్యక్తి ఓ అమ్మాయి. తన పెంచి పెద్ద చేసిన వాడే ఆస్తి కాజేయడానికి చూస్తాడు. ఆమె తప్పించుకుని తిరుగుతుంటుంది. ఇలాంటి సన్నివేశాలతో సినిమాను ఓపెన్ చేసినపుడే.. 'తిరగబడరా సామీ' ఎంత సిల్లీ సినిమానో ఒక హింట్ ఇచ్చేశాడు దర్శకుడు. సినిమాలో కొంచెం పిరికివాడైన హీరో విలన్ మీద తిరుగుబాటు చేయడానికి క్లైమాక్స్ వరకు టైం పడుతుంది కానీ.. ఈ సినిమా మాత్రం తొలి సన్నివేశం నుంచే ప్రేక్షకుల మీద తిరుగుబాటు చేసి చుక్కలు చూపించేస్తుంది. గత వారమే రాజ్ తరుణ్ నుంచి 'పురుషోత్తముడు' అనే సినిమా వచ్చింది. దాన్ని రాజ్ కనీసం ప్రమోట్ చేయడానికి కూడా ముందుకు రాలేదు. సినిమా చూశాక దీని మీద నమ్మకం లేక దానికి దూరంగా ఉన్నాడేమో అనిపించింది. 'తిరగబడరా సామీ' సినిమాకు మాత్రం ప్రి రిలీజ్ ఈవెంట్.. దాంతోపాటు ప్రెస్ మీట్లో కూడా పాల్గొనడంతో ఇదేదో కంటెంట్ ఉన్న సినిమానేమో అనుకున్నారు ప్రేక్షకులు. కానీ 'తిరగబడరా సామీ' చూశాక 'పురుషోత్తముడు' ఒక సూపర్ హిట్ మూవీలా అనిపిస్తే ఆశ్చర్యం లేదు. పెద్ద పెద్ద డైరెక్టర్లు కూడా ఒక దశ తర్వాత టచ్ కోల్పోతుంటారు. కానీ 'తిరగబడరా సామీ' సినిమా చూస్తే.. 'యజ్ఞం'.. 'పిల్లా నువ్వు లేని జీవితం' లాంటి సినిమాలు తీసింది ఈ రవికుమార్ చౌదరేనా అని అనుమానం కలుగుతుంది. రెండు గంటల సినిమా మొత్తంలో పర్వాలేదు అని చెప్పుకోవడానికి కూడా ఒక్క సీన్ లేకుండా.. ఆద్యంత ఔట్ డేటెడ్ ఫీల్స్ ఇస్తూ సాగుతుంది 'తిరగబడరా సామీ'. హీరో.. హీరోయిన్.. విలన్ సహా ప్రతి పాత్రా అర్థరహితంగా.. చాలా డ్రమటిగ్గా సాగే ఈ సినిమాను రెండు గంటల పాటు పూర్తిగా చూడడం కూడా పెద్ద పరీక్షగా మారుతుంది. అసలు హీరో పాత్రను డిజైన్ చేసిన తీరే విడ్డూరంగా అనిపిస్తుంది. హీరో ఒక అనాథ. చిన్నప్పుడే తన తల్లిదండ్రులకు దూరమవుతాడు. జాతరలో తప్పిపోయి ఒక వ్యక్తి చేరదీయడంతో పెరిగి పెద్దవాడవుతాడు. తనకు వచ్చిన కష్టం ఇంకెవ్వరికీ రాకూడదని తప్పిపోయిన వాళ్లను వెతికి పట్టుకోవడమే పనిగా పెట్టుకుంటాడు. ఐతే బతకడానికి ఏదో ఒక పని చేస్తూ.. దాంతో పాటే ఈ ఛారిటీ పెట్టుకుంటే ఓకే కానీ.. దీన్నే తన వృత్తిగా మార్చుకోవడమేంటన్నదే అర్థం కాదు. దీనికి మళ్లీ అతణ్ని టీవీ వాళ్లు పిలిచి.. తనది డిఫరెంట్ ప్రొఫెషన్ అంటూ ఇంటర్వ్యూ కూడా చేస్తారు. తనను చూసి ఇన్స్పైర్ అయిపోయిన హీరోయిన్.. తనను ప్రేమించి పెళ్లాడేస్తుంది. ఇంత డ్రమటిగ్గా.. సిల్లీగా హీరో హీరోయిన్ల పాత్రలను పరిచయం చేశాక సినిమా మీద ఇక ఏం ఆశలు పెట్టుకుంటాం. లీడ్ క్యారెక్టర్లే కాదు.. మిగతా పాత్రలు కూడా పేలవం. విలన్ పక్కన ఉండే రాధాబాయ్ పాత్రలో మన్నారాను చూశాక.. తన మీద తీసిన పాటను వీక్షించాక దర్శకుడిది ఎంత గొప్ప అభిరుచో అర్థమవుతుంది. పెద్ద బిల్డప్ ఇచ్చి విలన్ని పరిచయం చేశాక దాన్నో జోకర్ తరహా పాత్రగా మార్చేశారు. ప్రథమార్ధంలో అయినా కథేంటో తెలుసుకుందాం అన్న ఆసక్తి అయినా ఉంటుంది కానీ.. అదేంటో తెలిసిపోయాక ద్వితీయార్థాన్ని భరించడమే పెద్ద పరీక్షగా మారుతుంది. చివర్లో రాజ్ తరుణ్ తో తనకు ఏమాత్రం సూటవ్వని వీర లెవెల్ ఫైటింగులు చేయించి.. అర్థరహితమైన డైలాగులు చెప్పించారు. అప్పటికి ప్రేక్షకులు తిన్న దెబ్బలన్నీ ఒకెత్తయితే క్లైమాక్స్ మరో ఎత్తులా అనిపిస్తుంది. మరీ ఈ స్థాయిలో మా మీద తిరగబడాలా అని దండం పెట్టేసి ప్రేక్షకులు థియేటర్ల నుంచి బయటికి వస్తారు. నటీనటులు: కథల ఎంపికలో రాజ్ తరుణ్ జడ్జిమెంట్ పూర్తిగా దెబ్బ తినందనడానికి 'తిరగబడర సామీ' తాజా రుజువు. 'పురుషోత్తముడు' చూసి తనకు నప్పని చొక్కా ఎందుకు తొడుక్కున్నాడనుకున్నాం. కానీ ఇది దాన్ని మించిన కళాఖండం. కాకపోతే సినిమాలో అంతో ఇంతో సెన్సిబుల్ గా అనిపించేది రాజ్ పాత్రే. తన నటన పర్వాలేదు. కానీ చివర్లో చేసిన విన్యాసాలు మాత్రం తనకు ఏమాత్రం సూట్ కాలేదు. హీరోయిన్ మాల్వి మల్హోత్రా చాలా ఉత్సాహంగా నటించేసింది కానీ.. తన పాత్రలో విషయం లేదు. హీరోయిన్ కు అవసరమైన లుక్స్.. స్క్రీన్ ప్రెజెన్స్ తనకు లేవనిపిస్తుంది. రాజ్ పక్కన ఆమె పెద్దగా అనిపించింది. టాలెంటెడ్ మకరంద్ దేశ్ పాండేను ఈ సినిమాలో పూర్తిగా వేస్ట్ చేశారు. ఆయన ఓవరాక్షన్ భరించలేం. ఇక మన్నారా చోప్రా గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. తన కెరీర్లో ఇదే అత్యంత వరస్ట్ క్యారెక్టర్ గా నిలుస్తుందనడంలో సందేహం లేదు. తన మీద చిత్రీకరించిన పాట జుగుప్సాకరంగా అనిపిస్తుంది. రాజా రవీంద్ర.. ప్రగతి.. మిగతా ఆర్టిస్టుల గురించి చెప్పుకోవడానికి ఏమీ లేదు. సాంకేతిక వర్గం: టెక్నికల్ గా కూడా 'తిరగబడరా సామీ'లో విశేషాలు ఏమీ లేవు. జె.బి... బోలే షావలి కలిసి అందించిన పాటలు సోసోగా అనిపిస్తాయి. నేపథ్య సంగీతం చాలా రొటీన్. జవహర్ రెడ్డి ఛాయాగ్రహణం మామూలుగా సాగిపోయింది. నిర్మాణ విలువలు పర్వాలేదు. గతంలో 'సూర్య వెర్సస్ సూర్య' లాంటి వెరైటీ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన మల్కాపురం శివకుమార్ అసలు ఏం చూసి ఈ కథను సినిమాగా తీయాలని అనుకున్నాడో. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ రవికుమార్ చౌదరి గురించి ఏం చెప్పాలి. దర్శకుడిగా ఒక టైంలో గ్యాప్ వస్తే 'పిల్లా నువ్వు లేని జీవితం' సినిమాతో తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. కానీ ఈసారి మాత్రం రచయితగా.. దర్శకుడిగా కనీస స్థాయిలో కూడా మెప్పించలేకపోయాడు. పూర్తిగా ఔట్ డేట్ అయిపోయిన ఐడియా తీసుకుని.. అంతకుమించిన మూస ధోరణిలో నరేట్ చేశాడు. ఈ రోజుల్లో ఇలాంటి కథతో హీరోను.. నిర్మాతను ఒప్పించి సినిమా తీసిన అతడి నైపుణ్యాన్ని మాత్రం మెచ్చుకోవాలి.




EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com